# సూర్య

17 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

## అనంతపురం | శ్రీ సత్యసాయి

గురువారం | 15 ఫిబ్రవరి 2024 | పేజీలు 13


## నేడే నగరంలో గంధం, ఉరుసు వేడుకలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**
అనంతపురం నగరం పాత ఊరు స్వర్ణకారుల ఏరియా మహల్ దార్ వీధి లో వెలసియున్న దైవ స్వరూపులు సయ్యదా మాసుమా బీబీ సయ్యదా సారాన్ బీబీ మహిమాన్వితుల గంధం,ఉరుసు ఉత్సవ వేడుకలు నేటి ఉదయం (గురు వారం) ఘనంగా దర్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు దర్గా ఉత్సవ కమిటీ తెలిపింది. ప్రతి సంవత్సరం హిందూ, ముస్లిం సోదరులు సమైక్యంగా దైవ కార్యాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని ఈ మహోత్సవాలు అదోనికి చెందిన సద్గురువులు హజ్రత్ సయ్యద్ లతీఫ్ అహ మ్మద్ ఖాదరి స్వామి మరియు బనగానపల్లి కి చెందిన సద్గురు డా.హజరత్ సయ్యద్ హుస్సేన్ బాద్ షా ఖాద్రి స్వామి వారి ఆధ్వర్యంలో ప్రజల సహకారం లతో కులమతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. గంధం,ఉరుసు మహోత్సము సందర్భంగా దర్గ యందు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్నదానము, ఫక్కిర్ల జల్సా, దైవ ప్రార్థనలు జరుగనున్నాయి. ఈ దైవ కార్యంలో అందరూ పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని ఉత్సవ కమిటీ ఒక ప్రకటన ద్వారా కోరింది.



## దామోదరం సంజీవయ్య జయంతి

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి కీ"శే " దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ కొండయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి శివరంగ ప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్, సిపిఓ విజయకుమార్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ చాంద్ బాషా, పట్టు పరిశ్రమల శాఖ జాయింట్ డెరైక్టర్ పద్మవతి, జిల్లా ఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంగాధర్, వివిధ శాఖలు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ కీ"శే " దామోదరం సంజీవయ్య జీవితం అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమ న్నారు. సాధారణ దళిత కుటుంబంలో జన్మించి చిన్నతనం నుంచి ఎంతో కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగారని కలెక్టర్ పేర్కొన్నారు. దామోదరం సంజీవయ్య

మిగతా 03 ▸▸

## చేనేతలకు అండ టిడిపినే!!



### చంద్రబాబు సీఎం అయితేనే నేతన్నలకు మరింత అభివృద్ధి

- రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో చేనేతలు విజ్ఞతతో ఆలోచించాలి
- చేనేత మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి వ్యాఖ్య

**ధర్మవరం చేనేత రంగం పంచవ్యాప్తంగా గుర్తింపు కలిగి ఉందని భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం వల్లనే అది సాధ్యమవుతుందని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. బుక్ ఆఫ్ రికార్డ్ స్థాయికి ధర్మవరం పట్టు వస్త్రాలు వెళ్లడం ఏపీకి గర్వకారణమని భువనేశ్వరి అన్నారు.**

**ధర్మవరం మేజర్ న్యూస్ :**
ధర్మవరం నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా రాఘవేంద్రస్వామి కళ్యాణమం డపంలో నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో చేనేత మహిళలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. చేనేత లు ఎదుర్కొంటున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.. ధర్మవరం చేనేత చీరలకు 125 సంవత్సరాల చరిత్ర ఉంది. ధర్మవరంలో తయారుచేసే రక్షాబంధన్, సంపంగి, పుష్పవల్లి, రంగవల్లి పట్టు చీరల గురించి నాకు తెలుసన్నారు.
చంద్రబాబు పాలనలో చేనేతలకు గుర్తింపు కార్డులు ఇచ్చి రూ.50వేలు వరకు సబ్సిడీలు



అందించి ఆదుకున్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు అయ్యేలా చూస్తామని, కేంద్రం ఒప్పుకోకపోతే ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకుంటామని చంద్ర బాబు హామీ ఇచ్చారు. ఆత్మహత్య చేసుకున్న చేనేతల కుటుంబాలకు రూ.10లక్షలు పరిహా రం అందజేసే బాధ్యత టిడిపి దేనన్నారు. పేదరికం అనేది ఆడపిల్లల చదువుకు ఆటంకం కాకూడదనే ఉద్దేశంతోనే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా స్త్రీ విద్యకు ప్రాధాన్యతనిస్తున్నాం. అంతేకా కుండా అనంతపురంజిల్లాకు చంద్రబాబు కియా పరిశ్రమ తెచ్చి వేలాది ఉద్యోగాలు వచ్చేలా చేశారు. అంతేకాకుండా అనంతపురం జిల్లాలో టెక్స్ టైల్ పార్క్, ఫుడ్ పార్క్, పార్క్ మోబిస్ ఇండియా, హార్డ్ వేర్ క్లస్టర్లు, స్మార్ట్ సిటీ వంటి పరిశ్రమలు తెచ్చి ఉపాధి అవకాశాలు కల్పించారు. ఉద్యాన పంటల హబ్ గా అనంతపురం జిల్లాను చంద్రబాబు తీర్చి దిద్దారు. లోకేష్ ఇక్కడ పాదయాత్ర చేసే సమయంలో మిషన్ రాయలసీమ డిక్లరేషన్ ఇచ్చారు. అనంతపురం జిల్లాను

మిగతా 04 ▸▸

## నర్సులు vs ఎంఎన్ఓలు




### ఆసుపత్రిలో కోల్డ్‌వార్

- పట్టించుకోని ఉన్నతాధికారులు
- ఇబ్బందులు పడుతున్న రోగులు సహాయకులు

**మనిషి మొత్తం ఆరోగ్యకరంగా ఉంటేనే మానవుడు తన కార్యకలాపాలను చాలా సులువుగా చేసుకోగలడు. తన శరీరంలో ఏ ఒక్క భాగం సరిగా పనిచేయకపోతే అతనిని వికలాంగు డిగా భావిస్తారు. అయితే నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇదే తంతు కొనసాగు తోంది. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం అధికారుల అలసత్వం కారణంగా ఆసుపత్రికి వచ్చే రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**
ఇందులో భాగంగానే ఆసుపత్రి అభ్యున్నతికి అన్ని వర్గాల వారు తోడ్పాటుతో ముందుకు సాగాల్సిన పరిస్థితి ఏ మూలన కూడా కనిపించడం లేదు. ఇందుకు ప్రధాన కారణం ఆసుపత్రిలో నర్సులు వర్సెస్ ఎంఎన్ఓలుగా కోల్డ్ వార్ కొనసాగుతోంది. దీని ఫలితం మాత్రం అమాయకులైన రోగులు అనుభవించాల్సిన పరిస్థితి నెలకొంది.

#### నర్సులు వర్సెస్ ఎంఎన్ ఓ

బెడ్ మేకింగ్ కు సంబంధించి విధులలో భాగంగా ఇరువర్గాలుగా విడిపోయి ఎవరికి వారు తమ పని కాదంటూ తమ పని కాదని ఒక్కసారిగా గ్రూపులుగా మారే విధంగా పరిస్థితి మారింది. సాధారణంగా ఎం ఎన్ ఓ లు రోగులకు సహాయకులుగా వారిని వివిధ విభాగాలకు చేర్చే విధంగా విధులు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ వారు వైద్యుడు నిర్వహించే విధులు కూడా వారే నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది.

03 పేజీలో

## సమయానికి విధులకు హాజరు కావాలి

### నగర కమిషనర్ మేఘ స్వరూప్



**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్:**
నగరపాలక సిబ్బంది మరియు కార్మికులు విధులకు సమయానికి హాజరు కావాలని అనంత నగర కమిషనర్ మేఘ స్వరూప్ సూచిం చారు. బుధవారం ఒకటవ పారిశుద్ధ్య సర్కిల్ నందు పారిశుద్ధ్య కార్మికుల మస్టర్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. నగరంలోని 2 వ రోడ్డు, 3 వ రోడ్డు , 5వ రోడ్డు, ఆజాద్ నగర్, లక్ష్మి నగర్, కోవూరు నగర్ తదితర వీధులలో పారిశుద్ధ్యం నిర్వహణ విధానమును పరిశీలించి సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. పారిశుద్ధ్య కార్మికుల యొక్క విధులను పర్యవేక్షించి

మిగతా 03 ▸▸



## మాఘ శుద్ధ పంచమి శ్రీ సరస్వతి మాత

**రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మాఘ శుద్ధ పంచమి శ్రీ సరస్వతి మాత పర్వదిన సందర్భంగా స్థానిక పాఠశాల అధ్యక్షులు శ్రీ పోరాల్ల ధనార్జున పాఠశాల ప్రధానాచార్యులు రాజేశ్వరి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో యజ్ఞ కార్యక్రమం నిర్వహించి 90 మంది చిన్నారులకు స్థానిక స్వాముల ద్వారా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఓం నమశ్శివాయ సిద్ధం నమః అని అక్షర స్వీకారం చేయించారు. చిన్నారుల నాలుకపై బాసర నుండి తెచ్చిన శ్రీ గంధముతో బీజాక్షరాలు వాసి చిన్నారులను ఆశీర్వదించారు . పాఠశాల సమితి కార్యదర్శి శ్రీ సోమ నీలకంఠ వసంత పంచమి విశిష్టత గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. షో దశ సంస్కారాలలో అక్షరాభ్యాసము ఒకటి అని ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి తుకారం, కోశాధికారి సాంబమూర్తి, విద్వత్ సమితి సభ్యులు గంగాధర్ ,నాగభూషణ్ ఆచార్యులు చంద్రకళ, చిదానంద సభ్యులు పాల్గొన్నారు.

## రఘు సైనిక్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి, సరస్వతి పూజ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని సంగమేశ్వర సర్కిల్ సమీపంలో ఉన్న రఘు సైనిక్ స్కూల్లో బుధవారం వసంత పంచమి వేడుకల సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, పదవ తరగతి విద్యార్థుల సరస్వతి పూజ డైరెక్టర్ రఘు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు స్కూల్లో సరస్వతి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పదవ తరగతి విద్యార్థులను ఆశీర్వదించారు. చిన్నారుల చేయి పట్టుకొని పాఠశాల డైరెక్టర్ రఘు అక్షరాలు దిద్దించారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో మా స్కూల్ విద్యార్థులు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా సన్నద్ధం చేశామని తెలిపారు.

### డిఎస్సీలో పోస్టులు పెరగాలంటే
## జీవో నెం. 117 రద్దు చేయాల్సిందే..

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న డిఎస్సి లో కేవలం 6100 పోస్టులు భర్తీ చేయడానికి కారణం 117 జీవో అమలు చేయడమేనని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు.జివో 117 అమలు చేయడం వల్ల దాదాపు 5250 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని 3,4,5,6,7,8 తరగతులను ఉన్నత పాఠశాలల్లోకి విలీనం చేశారు. పాఠశాలల విలీనం వల్ల వేల సంఖ్యలో సెకండరీ గ్రేడ్ టీచర్ల పోస్టులు రద్దు కావడం జరిగిందని అన్నారు. విద్యార్థులు కూడా ఉన్నత పాఠశాలలకు నడిచి వెళ్లలేక డ్రాప్ అవుట్ అవ్వడం కూడా టీచర్ పోస్టులు తగ్గడానికి కారణమన్నారు. గత పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆంధ్రప్రదేశ్ లో 60వేల టీచర్ పోస్టులు ఖాళీ గా ఉన్నాయని ప్రకటించడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఏం ఇ ఓ -2 పోస్టులు క్రియేట్ చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఆర్ట్, క్రాఫ్ట్, టీచర్ల పోస్టులు రద్దు చేయడం దారుణమైన విషయం అని విమర్శించారు. అధికారం లోకి వచ్చిన వెంటనే డి ఎస్సి నోటిఫికేషన్ ఇవ్వకుండా 5 సంవత్సరాలు కాలయాపన చేసి ఇప్పుడు నోటిఫికేషన్ ఇవ్వడం కేవలం ఎన్నికల కోసమే అని అన్నారు.టెట్, డి ఎస్సీ కి కేవలం 30 రోజులు సమయం ఉండడం వల్ల అభ్యర్థులు మానసిక ఒత్తిడి కి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన మంజునాథరెడ్డి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం ఎద్దుల పల్లి గ్రామానికి చెందిన నాగరాజు ఆహ్వాన మేరకు యువ నాయకుడు మంజునాథరెడ్డి ప్రజా నాయకుడు కత్తిరిమల చెన్నకేశవరెడ్డి బుధవారం వల్లూరు స్వామి వివాహ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ పిలిచిన వెంటనే వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మంజునాథ రెడ్డి చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక ధన్యవాదాలు ఎందుకు మనమందరం కుటుంబ సభ్యులే ఇక్కడికి రావడం మా బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన టిడిపి నాయకులు



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బుధవారం మాజీ ఎంపీటీసీ గుర్రాల రామచంద్రుడు నూతన గృహప్రవేశానికి ఆహ్వానం మేరకు టిడిపి నాయకులు చవా గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు హాజరయ్యారు. పూజా కార్యక్రమం అనంతరం వారికి బహుమతులను అందజేశారు. అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామాంజనేయులు, మాజీ సర్పంచ్ రామకృష్ణ, బద్దెల రాముడు, నరసింహులు, విజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బడి బస్సు బోల్తా.. బడి పిల్లలకు స్వల్ప గాయాలు




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని షేక్షానిపల్లి వద్ద బుధవారం బడి బస్సు బోల్తా పడి, బడి పిల్లలకు స్వల్ప గాయాలైన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన ఏ వి ఆర్ ప్రైవేట్ ఆంగ్ల మాధ్యమం పాఠశాలకు చెందిన బడి బస్సు జరుట్ల రాంపురం నుంచి ఉరవకొండకు బయలుదేరింది. అప్పటికే బస్సులో 25 మంది దాకా విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. షేక్షానిపల్లి వదిలిన బస్సు లత్తవరం మీదుగా ఉరవకొండకు రావాల్సి ఉంది. షేక్షానిపల్లి నుంచి కొంత దూరం రాగానే మార్గం మధ్యలో బస్సు స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో బస్సు అదుపు తప్పింది. దీంతో రోడ్డు పక్కనే ఉన్న గుంతలోకి బస్సు దూసుకెళ్లింది. బస్సులో ప్రయాణించే పిల్లలకు స్వల్ప గాయాలు మాత్రమే కావడంతో వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కనీస నిబంధనలు పాటించకుండా బస్సులు నడుపుతున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రవేట్ పాఠశాలల పర్యవేక్షణలో మండల విద్యాశాఖ అధికారి పర్యవేక్షణ కరువైనట్లు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా కనీసం ఆర్టీవో అధికారులు నిబంధనలు పాటించని ప్రవేట్ యాజమాన్యాల బస్సులపై క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గృహ ప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే విశ్వ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన అంగన్ వాడి కార్యకర్త శ్వేతనాగు- నరసింహ మూర్తిల దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం కొలిమి లే అవుట్‌లోని జగనన్న కాలనీలో బుధవారం జరిగింది. ఈమహెూత్సవానికి ఉరవకొండ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు పలువురు వైస్సార్సీపీ నాయకులు ఈ గృహ ప్రవేశానికి హాజరయ్యారు.

### ఉపాధి హామీ కూలీలకు వంద రోజులు పూర్తి అయ్యేలాగా పని కల్పించండి - ఎంపీడీవో సుబ్బరాజు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జాతీయ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు వంద రోజులు పూర్తి అయ్యేలా పని కల్పించండి అని ఎంపీడీవో సుబ్బరాజు టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు జాతీయ ఉపాధి హామీ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బరాజు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీలకు నోరు రోజులు దగ్గరగా ఉన్న కుటుంబాలకు నూరురోజులు పని పూర్తి అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని అలాగే లేబర్ రిపోర్టింగ్ కూడా చేసుకోవాలని సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో భాగ్యలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ నాగేంద్రప్ప, స్వాతి, విజయ్ కుమార్ మండల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



### ఓటర్లజాబితాలో అవకతవకలపై
## చర్యలు తీసుకోండి
### తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన టిడిపి నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని 185 187 188 190 192 పోలింగ్ కేంద్రాలలో కొత్తగా వచ్చిన ఫారం 6ఓటర్ల అవకతవకలపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ హరినాథ్ రావుకు టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, శివయ్య, విజయ్ వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పైన తెలిపిన పోలింగ్ కేంద్రాలలో కొత్తగా వచ్చిన ఫారం 6 ఓటర్ల అవకతవకలు జరిగాయని, వాటి గురించి తెలుసుకొని ఆ కేంద్రాలలో సంబంధించిన ఓటర్ల లిస్టులు ఎంక్వయిరీ చేయగా వాటిలో దొంగ ఓట్ల చేర్పించడం జరిగిందని వేరే గ్రామంలో ఉన్న వారిని ఈ గ్రామంలో ఓటర్లులను చేర్పించిన వాటికి అప్రూవల్ చేసిన అధికారులపై ఎంక్వయిరీ చేయించి వారిపై చర్యలు తీసుకుని కేసులు పెట్టించాలని దొంగ ఓట్లను ఎవరైతే చేర్పించారో వారిపై కూడా చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు పెట్టవలెనని అలాగే ఆధార్ కార్డును ఫోర్జరీ చేసిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ హరినాథ్ రావుకు వినతిపత్రం అందజేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాబార్డ్, స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** నాబార్డ్ సౌజన్యంతో స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలోఆర్థిక అక్షరాస్యత అవగాహన పై బుధవారం అవగాహన సదస్సు బెలుగుప్ప మండలం తగ్గుపర్తి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ నందు ఉన్నటువంటి స్కీమ్స్ గురించి మరియు లోన్స్ గురించి, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, అదేవిధంగా జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సామాజిక భద్రత పథకాలు, ఇన్సురెన్సుల గురించి, పొదుపు సంఘాల గురించి, సైబర్ నేరాల గురించి తగుపర్తి గ్రామ ప్రజలకు ఎంవీ రూరల్ ఫోక్ ఆర్గనైజేషన్ కళా జాతర సభ్యులు రాఘవేంద్ర, మహేష్, అశోక్ కళాకారులచే మ్యాజిక్ షో ద్వారా, పాటల ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ నాగసుబ్రమణ్యం, బ్యాంక్ సిబ్బంది పి విశ్వనాథ్, కె. ఎర్రి స్వామి, క్యాష్ ఆఫీసర్ ఏఎన్ మధు నాయక్ తదితరులు హాజరయ్యారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల ఎస్సై యం. చంద్ర శేఖర్ కు రాబడిన సమాచారం బుధవారం తన సిబ్బందితో కలిసి శింగనమల గ్రామం ఆర్.టి.సి బస్టాండ్ దగ్గర అనంత హరి కృష్ణ అనే వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా మద్యం విక్రయి స్తుండగా అరెస్ట్ చేసి, అతని వద్ద 13 మద్యం బాటిళ్లను సీజ్ చేసి అతనిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

## సేవాగడ్‌లో ఉచిత వైద్య శిబిరం
### డాక్టర్ రమణనాయక్



**శింగనమల మేజర్ న్యూస్ :** నారాయణ ట్రస్ట్ సౌజన్యంతో జనరల్ సర్జన్ డాక్టర్ రమణ నాయక్, ఫిజీషియన్ డాక్టర్ రఘురాం ఆధ్వర్యంలో సేవాగడ్ లో మెగా ఉచిత వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ నెల 13,14,15. తేదీలలో సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి బంజారాలు దాదాపుగా లక్ష మందికి పైగా భక్తులు వచ్చి దర్శించుకుంటారు. వీరిని దృష్టిలో ఉంచుకొని డాక్టర్ రమణా నాయక్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అనేకమంది భక్తులు వైద్య సేవలు వినియోగించుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జనార్ధన్ నాయక్, టీటీడీ సభ్యులు అశ్వర్థ నాయక్, కేశవనాయక్, రవీంద్రనాయక్ పాల్గొన్నారు.

## నాగేశ్వరమ్మ మృతదేహానికి నివాళులర్పించిన దండు శ్రీనివాసులు

**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల మండల పరిధిలోని పెద్దమట్లగొంది గ్రామానికి చెందిన దండుసాయి భార్య నాగేశ్వరమ్మ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీలో నాగేశ్వరమ్మ పార్థివ దేహానికి నివాళులర్పి%శీ%చి కుటుంబ సభ్యులకు ఓదార్చిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, అనంతరం ఆయన మాట్లాడుతూ నాగేశ్వరమ్మ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు, ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, దండు సతీష్ రాయల్ దాసరి వెంకటరమణ దండు ప్రకాష్,మునేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు స్పందించలేదని
# ఆరోపించడంలో వాస్తవం లేదు

**సివిల్ సమస్య కావడం వల్ల కోర్టును ఆశ్రయించమని సూచించాం**

**అనంతపురం 4 వ పట్టణ సి.ఐ ఆర్.ప్రతాప్ రెడ్డి**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కేవీ కనస్ట్రక్షన్ వారిపై ఇచ్చిన ఫిర్యాదు విషయంలో తాము స్పందించామని... సివిల్ సమస్య కావడం వల్ల కోర్టును ఆశ్రయించమని సూచనలు చేశామని అనంతపురం 4 వ పట్టణ సి.ఐ ఆర్.ప్రతాప్ రెడ్డి తెలియజేశారు. కేవీ కనస్ట్రక్షన్ నిర్వాహకుడు తమను మోసం చేశాడని... ఈవిషయంలో పోలీసులను ఆశ్రయించినా తమకు న్యాయం చేయలేదంటూ రంజిత్, రవీంద్రనాథ్ లు నిన్న మీడియా ముందు ఆరోపించారన్నారు. వీరి సమస్య పోలీసు పరిధిలోకి రాదని... సివిల్ డిస్ప్యూట్ కావడం వల్ల ఎం ఎల్ ఎస్ ఏ కు గానీ లేదా కోర్టుకు వెళ్లమని సూచించాము. గత డిశంబర్ నెలలో వీరు పోలీసు స్పందనకు వచ్చి పిటీషన్ ఇచ్చారని... వెంటనే స్పందించి వారి సమస్య బిల్డర్ కు ల్యాండ్ ఓనర్ కు మధ్య బ్రీచ్ ఆఫ్ అగ్రిమెంట్ అయినందున కోర్టు నుండి ఆర్డర్స్ వచ్చిన తర్వాత చర్య తీసుకుంటామని సూచనలు చేశామని సి.ఐ తెలియజేశారు.

## రేపు ఉద్యోగ మేళా

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఏ ఎఫ్ ఎకాలజి సెంటర్ ఆధ్వర్యంలో ఫ్యూషన్ మైక్రో ఫైనాన్స్ సంస్థ నేతృత్వంలో ఉద్యోగమేళాను రేపు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. మేళాను ఏఎఫ్ ఎకాలజీ సెంటర్, ఉప్పరపల్లి రోడ్డు, ఆర్డీటి స్టేడియం ఎదురుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటర్ పాస్, డిగ్రీ పాస్/ ఫెయిల్ అయిన వారు అర్హులని తెలిపారు. అభ్యర్థులు 22 నుంచి 32 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులకు తప్పనిసరిగా టు వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. ఉద్యోగమేళా లో ఎంపికైన అభ్యర్థులు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గుంతకల్లు, రాయదుర్గం, అనంతపురం, తాడిపత్రి, పెనుగొండ, కదిరి, గోరంట్ల, హిందూపురం, కళ్యాణదుర్గం, ఉరవకొండ తదితర ప్రాంతాలలో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. వారికి 15 వేల నుంచి 25 వేల వరకు జీతాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ బయోడేటా/ రెజ్యూమ్ తో ఈనెల 16వ తేదీన జరిగే ఉద్యోగమేళా కు హాజరుకావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 6305900106, 9550676098 నంబర్లకు సంప్రదించాలన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జూనియర్స్ హాకీ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని సమీరా

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** జూనియర్స్ హాకీ పోటీలలో రాష్ట్రస్థాయికి



ఎంపికైన కళ్యాణదుర్గం పట్టణంలోని నార్త్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సమీరాను పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు రాయల్ వెంకటేష్ అభినందించి గోల్డ్ మెడలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపించి మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్య రీత్యా కూడా క్రీడలు ఎంతో దోహదపడతాయని అందుకు క్రీడో ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా అవసరమని విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని సమీరాకు గోల్డ్ మెడల్ బహుకరించి విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాయల్ వెంకటేష్ తో పాటు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చల్లా కిరణ్ చౌదరి, ఉపాధ్యాయులు శివన్న, రాఘవేంద్ర, నిర్మల, షకీలా, పద్మ, విజయ సున్న వెంకటేశులు, రాధా, లావణ్య, పలు ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రాకార ఉత్సవం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం చెరువుకట్ట రోడ్డులో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు బుధవారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వినయ్ స్వామి తెలిపారు. ఉదయాన్నే స్వామివారికి గంగా పూజ, నేయి అభిషేకం, భస్మాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించి సాయంత్రం ఉత్సవమూర్తిని కి ప్రాకార ఉత్సవ నిర్వహించి తీర్థ ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు నాగభూషణం మాట్లాడుతూ ప్రతి బుధవారం శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవా మూర్తికి ప్రాకారోత్సవ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# నర్సులు వర్సెస్ ఎంఎన్ఓలు

మొదటి పేజీ తరువాయి

దీనికి తోడు నర్సులు కేవలం వారిని వారి వ్యక్తిగత పనులకు సైతం వాడుకుంటున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారిని టీ తీసుకురమ్మని టిఫిన్ తీసుకురమ్మని ఏటీఎంలో డబ్బులు డ్రా చేసుకో రమ్మని ఇలా ఒక్కటేంటి అనేక పనులను వారిని వాడుకుంటున్నారు. మేకింగ్ తమ కోర్సులో కనీసం ఎలా నిర్వహించాలని అంశం కూడా లేదని ఎమ్ ఎన్ ఓ లు పట్టుబట్టారు. వారిపై బెడ్ మేకింగ్ ను వృద్ధాలని నర్సులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. తమకు సంబంధం లేకపోయినా అనేక పనులను తమను వాడుకుంటున్నారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వారు కూడా ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని తమ కార్యకలాపాలను మరింత ఉధృతం చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతోపాటు ఆసుపత్రిలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్న వారిని వారిపై ఆధిపత్యం చలాయించేలా కొందరి వ్యవహార తీరు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. వారిని తమపైనే ఫిర్యాదు చేస్తారా అని భయభ్రాంతులకు గురి చేస్తున్న సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. దీనికి సంబంధించి తమ విధుల పట్టికలో లేదని వారు వాదిస్తుంటే దీనికి సంబంధించి ప్రత్యేక ఆదేశాలు ఉన్నాయా అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో ఈ వ్యవహారం అత్యంత చర్చనీయాంశంగా మారింది. తమ విధులను తప్పుదోవ పట్టించేలా తమను అత్యంత దిగజారిన వ్యవహరించే విధంగా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఉన్నతాధికారుల ఎదుటే ఒకరిపై ఒకరు వాదనకు దిగారు. ఆ సమావేశం కాస్త అర్ధాంతరంగా ముగిసిపోయిందని వాపోతున్నారు. ఓ ఉన్నతాధికారి మీరు చేసేది ఏమిటని ప్రశ్నించడం జరిగిందని తెలిసింది.

ఎం.ఎన్.ఓలకు ఒక్కోచోట ఒకో వ్యవహారం కొనసాగుతోందని దీనిపై ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదంటూ అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఇతర వైద్యశాలల్లో క్యాజువాలిటీ లీవ్ 35 వరకు ఉండగా ఇక్కడ మాత్రం కేవలం 20 వరకు అందించి తమను వేధిస్తున్నారంటూ వాపోతున్నారు. దీనికి సంబంధించి ఫైల్ గత కొన్ని నెలలుగా కిందిస్థాయి ఉద్యోగి వద్దనే ఆగిపోయిందని ఆమె కనీసం విధులు కూడా నిర్వహించకుండా తమపై పెత్తనం చలాయిస్తున్నారంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్న ఉద్యోగులమని తమపై వివక్షతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారంటూ వారు కన్నీటి పర్యంతం అవుతున్నారు. అనేకసార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు పట్టించుకోవడం లేదంటూ వాపోతున్నారు.

### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కోల్డ్ వార్ కొనసాగుతుంటే ఉన్నతాధికారులు కనీసం వాటి పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆసుపత్రి అభివృద్ధిలో వారు కీలకంగా వ్యవహరించాల్సిన పరిస్థితుల్లో ఎవరికి వారు యమునా తీరుగా వ్యవహరిస్తున్నారు దీంతో ఆసుపత్రిలో కార్యకలాపాలు సవ్యంగా సాగక ఆసుపత్రికి చేరుకున్న రోగులు వారి సహాయకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సిబ్బంది లేక వారే తమ వారిని ఆయా విభాగాలకు తీసుకెళుతున్న సంఘటనలు రోజులో వందల వేల సంఖ్యలో జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ఉన్నతాధికారులు వీటిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## దామోదరం సంజీవయ్య జయంతి

మొదటి పేజీ తరువాయి

జాతికి చేసిన సేవలను గుర్తించి 2008లో విశాఖపట్నంలో స్థాపితమైన ఆంధ్రప్రదేశ్ నేషనల్ యూనివర్సిటీకి వీరి జ్ఞాపకార్థం 2012 లో దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూని వర్సిటీ గా పేరు మార్చారని కలెక్టర్ తెలిపారు. అంతేగాక పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, రాజాజీ, ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల్ రెడ్డి, నీలం సంజీవరెడ్డి తదితరుల మంత్రివర్గంలో వివిధ శాఖల కు మంత్రిగా పనిచేసి తనదైన శైలిలో ప్రజలకు ప్రభుత్వ రంగ సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో అనేకమార్లు మంత్రి పదవిని అలంకరించి నిజాయితీగా ప్రజలకు సేవలందించడం తో పాటు ప్రజాహిత పాలన కోసం అనేక సంస్కరణలు అమలుచేసి అందరి మన్ననలను పొందారని తెలిపారు. మొట్టమొదట "వృద్ధాప్య పెన్షన్ పథకం"రూపకర్తగా దామోదరం సంజీవయ్య కే ఘనత దక్కుతుం దన్నారు. దామోదరం సంజీవయ్య జీవితం స్ఫూర్తిదాయక మన్నారు.

## గుండెపోటుతో యువరైతు మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఎర్రగుడి గ్రామంలో యువ రైతు ఉమాపతి (43) గుండెపోటుతో బుధవారం మృతి చెందడం జరిగింది. రైతు ఉమాపతి బుధవారం ఉదయం ఛాతిలో నొప్పి అని బాధపడ్డారని బంధువులు బెలుగుప్పకు ఆసుపత్రికి తీసుకురావడంతో వైద్యం కోసం కళ్యాణదుర్గం తీసుకోవాలని డాక్టర్ సూచించడంతో కళ్యాణదుర్గంకు పోతుండగా మార్గమధ్యలో మృతి చెందడం జరిగిందని తెలిపారు. మృతునికి నాలుగు ఎకరాల పొలం ఉందని, భార్య వన్నూరమ్మ ముగ్గురు కూతుర్లు అంజలి, పల్లవి, సౌమ్య, తమకు దిక్కు ఎవరంటు కన్నీరు మున్నీరుగా విలపించడం జరిగింది. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని



రేకులకుంట,వెంకటాపురం, దయ్యాలకుంటపల్లి, సంజీపురం, చెన్నంపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను మండల తహసిల్దార్ హనుమాన్ నాయక్, ఎంపీడీవో శోభారాణి, ఈఓఆర్డి దామోదరమ్మ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతుల పైన, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్ల పనితీరు పట్ల స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నాడు నేడు పనులకు సంబంధించి పనితీరు ను ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాలు మరమ్మతులకు సంబంధించి కానీ సౌకర్యాలపై కానీ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి సమాచారాన్ని అందించాలన్నారు.

## సమయానికి విధులకు హాజరు కావాలి

మొదటి పేజీ తరువాయి

వారి యొక్క మస్టరు విధానము పరిశీలించారు. ప్రతి పారిశుద్య కార్మికులు చేతి తొడు గులు ధరించాలని శానిటరీ కార్యదర్శులకు పలు ఆదేశాలు ఇచ్చారు. చెత్త సేకరణతో పాటు ఆయా డివిజన్ లలో మురుగునీటి పారుదల వ్యవస్థను పరిశీలించారు, అటెండన్స్ సేకరించు పని ఉదయం 5:30 నిమిషములకు పూర్తి చేసి విధులలోకి వెళ్లాలని 6 అవుతున్న విధుల కు రావటం ఏంటని ఇలా అయితే ముఖ్య రహదారులు ట్రాఫిక్ సమయములోఎలా శుభ్రం చేస్తారని, ఇలాంటి తప్పులు ఇంకొకసారి జరిగితే ఉపేక్షించానని ఉదయం ఎట్టి పరిస్థితిలో 5:30 అటెండన్స్ ముగించుకొని విధులలో ఉండాలని తీవ్రంగా హెచ్చరిస్తూ, రోడ్ల పై చెత్త కనిపించకూడదు అని కార్మికులకు కమిషనర్ స్పష్టం చేశారు.

## చందనలో గ్రామసభ

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చందన గ్రామంలో



బుధవారం సిఐ నాగార్జున రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని ఎలక్షన్లు దగ్గర పడుతున్నాయని ఒకవేళ గొడవలు గాని ఫ్యాక్షన్ను తెర లేపితే పోలీస్ అంటే ఏదో చూపిస్తామని వారు హెచ్చరించారు. ముఖ్యంగా జూదాల జోలికి వెళ్తే కఠిన చర్యలు తప్పవని, జూదాలు జరుగుతున్నాయని తెలిస్తే వెంటనే మాకు తెలియజేయాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని సిఐ నాగార్జున రెడ్డి తెలిపారు.

## రథసప్తమి వేడుకలకు మాజీ ఎమ్మెల్యే విశ్వకు ఆహ్వానం

**శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకోవాలని కోరిన గ్రామస్తులు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం బూదగవి గ్రామంలోని శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 16 న జరిగే రథసప్తమి వేడుకలకు మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డికి బూదగవి గ్రామస్తులు, వైస్సార్సీపీ నాయకులు ఆహ్వానించారు. అనంతపురం నగరంలోని విశ్వేశ్వరరెడ్డి నివాసంలో ఎంపీపీ నరసింహులు, నాయకులు ధనుంజయ, రామాంజనేయులు, ఎర్రిస్వామి, ధనుంజయ, లింగన్న, అల్లిబ్రప్ప, భక్తులు తదితరులు ఆయనను కలిసారు. ఈ సందర్భంగా సూర్య దేవాలయం జరిగే ఉత్సవ వివరాలను మాజీ ఎమ్మెల్యే కి వివరించారు. రథసప్తమి రోజున కుటుంబ సమేతంగా ఆలయానికి రావాలని స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని కోరారు. అనంతరం ఆహ్వాన పత్రికలను అందజేశారు.



## ఓపీ కష్టాలు

# తీరేదెన్నడు?

### గంటల తరబడి తప్పని నిరీక్షణ

**నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఓపి కౌంటర్ ప్రారంభం కానీ వైనం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఓపికష్టాలు తీరడం లేదు. ఓపి పొందాలంటే కొత్త సినిమా టికెట్ పొందినంత వ్యవహారం నడుస్తోంది. కొత్త సినిమా టికెట్ అయినా ఆన్లైన్లో బుక్ చేసుకుని యదేచ్ఛగా వెళ్లి సినిమాను వీక్షించవచ్చు. కానీ ఇక్కడ మాత్రం ఆ పరిస్థితి కనబడడం లేదు. పత్రికల్లో కథనాలు ప్రచురించిన స్పందించే అధికారులే కరువయ్యారు. ఇష్టానుసారంగా వ్యవహరించుకుంటూ ఆసుపత్రి వ్యవహారమంతా ప్రశ్నార్థకంగ మారే పరిస్థితి నెలకొంది. పి కోసం ఓపి కోసం వస్తున్న వారు రోజువారి ఇబ్బందులు తప్పడం లేదంటూ వాపోతున్నారు.

గంటల తరబడి క్యూ లైన్ లోనే రోగులు నిరీక్షణ తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు. ప్రధానంగా వీటికి సంబంధించి కౌంటర్లు ఉన్న వారికి సహాయకులుగా వైద్య సిబ్బంది అక్కడ తిష్ట వేసుకొని కూర్చున్న గంటల తరబడి నిరీక్షణ మాత్రం వారికి తప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన యాప్ ద్వారా ఓపి సులువుగా లభిస్తుందని గొప్పలు చెప్పుకుంటున్న అధికార యంత్రాంగం మాత్రం ఓపి కోసం క్యూ లైన్ లలో రోగులు పడుతున్న అవస్థలు వారికి కనిపించడం లేదు. ఇది అత్యంత దౌర్భాగ్యమైన పరిస్థితి అంటూ వారు వాపోతున్నారు. ఉదయం 9 గంటలకు ఓపి కోసం లైన్ లో నిలబడితే 12 గంటల వరకు కూడా ఓపి దొరకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంకో పది నిమిషాలు ఉంటే ప్రధాన వైద్యులు అక్కడి నుంచి వెళ్ళిపోతున్నారు దీంతో వైద్యం అందకనే రోగులు వెను దొరుకుతున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార యంత్రాంగం కూడా వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కేవలం వారు చూసి చూడనట్లుగా వ్యవహరించుకుంటూ కార్యక్రమాన్ని నడిపేస్తున్నారు. రోగుల అవస్థలు రోగులవి తమ వ్యవహారం తమదే అన్నట్లుగా ఈ తతంగం కొనసాగుతోంది. సులువైన మార్గంలో గోపి పొందాలంటే పడరాని ఫీట్లు పడాల్సిందే అంటూ ఆవేదన చెందుతున్నారు.

**కొత్త ఓపి నెలల తరబడి నిరీక్షణ**

ఆసుపత్రి ప్రాంగణంలో కొత్త ఓపి ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తామని కొత్త హంగులతో రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులువుగా ఓపిని తీసుకునేలా చర్యలు తీసుకుంటామని అధికారులు పెద్ద ఎత్తున డబ్బా కొడుతున్నారు. గత నాలుగు నెలల నుంచి ఓపికౌంటర్లు నత్తనడకన పనులు కొనసాగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరతనట్లు వ్యవహరిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం అనేక ఆరోపణలతో నత్తనడకన పనులు సాగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. సాధారణంగా ఏవైనా పనులు చేయిస్తే నిర్ణీత గడువు పెట్టి గడువులోపు పూర్తి చేయాలని నిబంధనలు ఉంటాయి. కానీ ఇక్కడ మాత్రం రోజుల్లో నెలల తరబడి వ్యవహారం కొనసాగుతున్న అధికారులు ఊసేత్తారు ఉన్నతాధికారులు పట్టించుకోరు నిర్లక్ష్య వైఖరితో సాధారణ రోగులు రోజురోజుకీ ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురిస్తోంది. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకుని ఓపి సేవలు సులభతరం చేయాలని కోరుతున్నారు.

## అక్క చెల్లెమ్మలకు కొండంత ఆసరా జగన్ ప్రభుత్వం

**అనంతపురం ఎంపీ కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త పిడి రంగయ్య**



**శెట్టూరు/కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండల కేంద్రం నందు బుధవారం అనంతపురం ఎంపీ కళ్యాణదుర్గం నియోజకవర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త పిడి రంగయ్య వైయస్సార్ ఆసరా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మలకు ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కొండంత ఆసరా అని అన్నారు డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు పొదుపు మహిళలకు ఆసరా చెక్కును మహిళా సభ్యురాళ్లకు 990సంఘాలకు గాను 5.69లక్షల రూపాయల మెగా చెక్కును స్వయం సహాయక సభ్యురాలకు అందజేశారు. అనంతరం ఇచ్చిన వాగ్దానం మాట తప్పని ముఖ్యమంత్రి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు లభించడం రాష్ట్ర ప్రజల అదృష్టమని అన్నారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి పాలనలో కేవలం మాయ మాటలతో కల్లి బుల్లి కబుర్లు చెప్పి కాలం గడిపేసారని ఆరోపించారు. మహిళల రుణమాఫీతో పాటు పలు వర్గాలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన చరిత్ర గత పాలకులది అని విమర్శించారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట చేసిన వాగ్దానం నెరవేర్చే మహిళ లోకానికి కొండంత అండగా నిలిచారని పేర్కొన్నారు. త్వరలోనే జరిగే ఎన్నికలలో శుష్క వాగ్దానాలు కల్లిబల్లి మాటలతో మాయ చేసే నాయకులు ప్రజల ముందుకు వస్తారని అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మంచి చేసిన నాయకుడికి ప్రజా శ్రేయస్సు అభివృద్ధిని కాంచిస్తూ పాలన సాగిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలోని నా అక్కలు నా చెల్లెమ్మలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలన్న ఆకాంక్షతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేయవలసిన వన్నీ చేశారని మహిళలకు ఇంత చేసిన జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసు కోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ రాధా రాణి, ఏపీఎం రాజశేఖర్ జడ్పీటీసీ గుదెల్ల నాగరాజు అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వెలుగు సీసీలు ఆనిమేటర్లు మహిళా సంఘ సభ్యురాళ్లు, వైయస్సార్ సిపి నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలకు అండ టిడిపినే!!

మొదటి పేజీ తరువాయి



ఆటోమొబైల్ హబ్ గా చేస్తానని హామీ ఇచ్చారు. ఇవన్నీ జరగాలంటే రానున్న ఎన్నికల కురుక్షేత్రం లో మహిళలు ఓటు అనే ఆయుధాన్ని దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దె దించడానికి వాడాలన్నారు.

**రాజకీయాల్లో మచ్చలేని వ్యక్తి చంద్రబాబు : పరిటాల శ్రీరామ్**

రాజకీయాల్లో మచ్చలేని వ్యక్తి చంద్రబాబుపై జగన్ ప్రభుత్వం అక్రమ కేసు పెట్టి జైల్లో పెట్టినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టీడీపీ కార్యకర్త, తెలుగువారంతా అయోమయానికి గురయ్యారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనస్తాపానికి గురై చనిపోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను నేరుగా వచ్చి పరామర్శించి, వారికి ఆర్థికసాయం అందించడానికి భువనేశ్వరి నేరుగా ప్రజాక్షేత్రంలోకి వచ్చారన్నారు. భవిష్యత్తు మారాలని భువనేశ్వరి ఏ విధంగా పట్టుదలతో కృషి చేస్తున్నారో చూసి రాష్ట్రంలోని మహిళలంతా తెలుగుదేశం ప్రభుత్వాన్ని తెచ్చుకునేందుకు కృషి చేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు.

**చేనేత పరిశ్రమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్ : ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ**



ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా భువనేశ్వరి ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకుంటున్నారు. ప్రకృతి విపత్తు సమయంలోనూ ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనేక సహాయక చర్యలను భువనేశ్వరి చేపట్టి రాష్ట్ర ప్రజలకు అండగా నిలిచారన్నారు. జాతీయ చేనేత దినోత్సవం రోజునే చేనేతలు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారని ఆమె విమర్శించారు. చేనేత మహిళను అయిన నన్ను క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఎమ్మెల్సీగా చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు.

### రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి

## దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులు

**జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆంధ్ర రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 103వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14వ తేదీన కర్నూలు జిల్లా కల్లూరు మండలంలోని పెద్దపాడులో ఒక దళిత కుటుంబంలో జన్మించారన్నారు. ఆయన రాష్ట్ర మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా సేవలు అందించారని, చిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కిందని, ఆయన సేవలు ఎంతో గొప్పవన్నారు. ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. దామోదరం సంజీవయ్య జాతికి చేసిన సేవలను గుర్తించి 2008లో విశాఖపట్నంలో స్థాపితమైన ఆంధ్రప్రదేశ్ నేషనల్ యూనివర్సిటీకి వీరి జ్ఞాపకార్థం 2012 లో దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ గా పేరు మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, డీఆర్డీఏ పిడి నరసింహా రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రాం స్టేషన్ డైరెక్టర్ నాగేశ్వర రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ ఎడి రామసుబ్బారెడ్డి, మార్కెటింగ్ ఎడి చౌదరి, క్రిస్టియన్ మైనారిటీ అధికారి మధుసూదన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు నోటీసులపై కాలవ ఆగ్రహం



**రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో నిబంధనలు పాటించకుండా, వెలుగు అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. గుమ్మగట్టలో జరిగే ఆసరా కార్యక్రమంలో తనను పాల్గొనరాదంటూ, బుధవారం ఉదయం పోలీసులు నోటీసు ఇవ్వడాన్ని ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసరా కార్యక్రమంలో మహిళా సంఘాలకు మెట్టు గోవిందరెడ్డి చెక్కులు ఎలా పంపిణీ చేస్తాడని ఆయన ప్రశ్నించారు. ఎటువంటి ప్రోటోకాల్ లేని మెట్టు గోవిందరెడ్డిని ప్రభుత్వ కార్యక్రమాలకు ఎలా ఆహ్వానిస్తారని కాలవ నిలదీశారు. ఇటీవలే ప్రభుత్వం అతన్ని ఏ.పి.ఐ.ఐ.సి చైర్మన్ పదవి నుండి తొలగించిందని గుర్తు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మెట్టు గోవిందరెడ్డి ప్రభుత్వ కార్యక్రమాల్లో అతిథిగా ఎలా పాల్గొంటున్నాడో సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ కార్యక్రమాలను వైసిపి సభలుగా మార్చారని మండిపడ్డారు.

అధికార పార్టీకి రాజకీయ ప్రయోజనాలు కలిగించే విధంగా అధికారులు వ్యవహరిస్తురన్నారు. 2004 -09 మధ్యకాలంలో మెట్టు ఎమ్మెల్యేగా ఉంటే, తాను 2014-19 ఎమ్మెల్యేగా ఉన్నానని తనని ఎందుకు ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవడం లేదని వెలుగు అధికారులను వివరణ కోరానని స్పష్టం చేశారు. ఆహ్వానం అందించిక పోగా తనకు పోలీసులు నోటీసులు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న మాజీ ఎమ్మెల్యేలకు ఒక గౌరవం, ప్రతిపక్షంలో ఉన్న వారిని మరోలా చూడడం సబబు కాదన్నారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి ప్రోటోకాల్ నిబంధనల ఉల్లంఘన తీరును నిశితంగా గమనించి, సంబంధింత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసం నేర్పిన సీడీపీఓ



కదిరి టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని గంగిరెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథులుగా సీడీపీఓ రాధిక, సూపర్‌వైజర్ మమతలు హాజరయ్యారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారుల చేత సీడీపీఓ పలుక అక్షరాభాస్య కార్యక్రమం చేయించారు. చిన్నారుల చేత అక్షరాసులను దిద్దించారు. నేటి సమాజంలో విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఉందని, అంగన్వాడి స్థాయి నుంచి విద్యను నేర్పిస్తున్నట్లు తెలిపారు. మూడేళ్ల తర్వాత చిన్నారులకు సర్టిఫికెట్‌ను సైతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన విద్యార్థి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అలుగుంటివారిపల్లి ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచే స్తున్న శ్రీనివాసులు రెడ్డి, సాయి ప్రసన్న (మాజీ కేజీబీవీ ఎస్ ఓ నంబులపూలకుంట)దంపతుల కుమారుడు సాయి దివ్య తేజ రెడ్డి జేఈఈ మెయిన్స్ మొదటి సెషన్ లో 275 మార్కులతో 99.97 శాతం తో ఉత్తీ ర్ణత సాధించాడు. పద వ తరగతిలో మండల కేంద్రంలోని పాఠశాల లో చదివి 580 మార్కులతో ఉత్తీర్ణత సాధించి మండల టాపరుగా నిలిచా రు. ఈ సందర్భంగా మం డల ఎంఈఓ లు గోపా ల్ నాయక్, సుబ్బిరెడ్డి, ఎస్టియు జిల్లా అధ్య క్షులు హరిప్రసాద్ రెడ్డి మండల ఉపాధ్యా యులు అభినంద నలు, శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్య త్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని ఆకాంక్షించారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో వసంత పంచమి వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని కోర్ట్ రోడ్లో శ్రీ చైతన్య పాఠశాలలో వసంత పంచమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏజీఎం సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడుతూ మాఘమాసము ప్రారం భంలో వచ్చే పంచమి రోజున సరస్వతి దేవి జన్మదినమని బ్రహ్మాపురాణం ప్రకారం చదువుల తల్లి సరస్వతీదేవి ఆ రోజునే జన్మించిందని ఆ రోజున పిల్లలందరికీ అక్షరా భ్యాసం చేసినట్లయితే మంచి ఉన్నత విద్యావంతులు అవుతారని చాలామంది తల్లిదండ్రు లలో నమ్మకం ఉందన్నారు. అందుకే ఆ రోజునే చాలామంది పిల్లలకి అక్షరాభ్యాసం కూడా చేయిస్తారన్నారు. ఇది ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాలలో ఎక్కువగా పాటిస్తారు ఈ రోజున అన్నప్రాసనకి అక్షరాభ్యాసానికి ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారన్నారు. ఇళ్లలోనే కాకుండా పాఠశాలలోనూ కళాశాలలోనూ సరస్వతీ పూజ నిర్వహిస్తారు అని తెలిపారు. అనంతరం సుబ్బారెడ్డి చేతుల మీదుగా కొంతమంది విద్యార్థులకు పాఠశాల ఆవరణంలో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ తబస్సుం ,వైస్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ ,అకాడమిక్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఏవో గోపాల్, డీన్లు సిరాజుద్దీన్ అప్పలనాయుడు మహేష్ ప్రైమరీ ఇంచార్జ్ నీరజ భారతి తేజస్విని ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ పాల్గొన్నారు.

## సీతారాముల రథానికి హారతులు పట్టిన భక్తులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : అయోధ్య సీతారా ముల కళ్యాణ మహో త్సవ ఆహ్వాన రతానికి బుధవారం మండల కేంద్రంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి భక్తి పారవశ్యంతో జయ జయ ధనులతో, మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికారు. ఈనెల 21న కదిరి పట్టణంలో సేవా భారతీయ ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న అయోధ్య సీతారాముల కల్యాణ మహోత్సవానికి ప్రజల ను ఆహ్వానించడానికి చేపట్టిన ఈ కార్యక్ర మంలో 11 మండ లాల్లోని ప్రజలను నేరుగా ఆహ్వానించడం జరుగుతుందని, అభి లాష కలిగిన దంప తులు కళ్యాణో త్సవంలో పాల్గొన డానికి తమ పేర్లు నమోదు చేసుకోవా లని బిజెపి పార్టీ అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల్ ప్రకాష్ ఈ సందర్భంగా తెలిపారు..బుధవారం స్థానిక పాత ఊరులోని ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభించిన ఈ ఆహ్వాన రథయాత్ర పురవీధులలో ఊరేగి మండల పరిధిలోని వలిమి చెర్లోపల్లి, గాండ్ల వారిపల్లి, గంగిరెడ్డిపల్లి, మర్తాడు గ్రామాలలో చేపట్టిన కార్యక్రమానికి ప్రజలు భక్తి కీర్తనలు, కోలాటా లతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో అంబటి ప్రకాష్, వెంకట్, నారాయణ స్వామి, రమణప్ప, శ్రీనివాసులు తదిత రులు పాల్గొన్నారు.



## మహిళలు ఆత్మస్థైర్యంతో నిలవాలన్నదే జగన్ ఆకాంక్ష : ఎమ్మెల్యే



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్: మహిళలు ఆత్మస్థైర్యంతో బ్రతకాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష అని శాసనసభ్యుడు దిద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో నాలుగవ విడత డాక్టర్ వైయస్సార్ ఆసరా క్రింద స్వయం సహాయక సంఘాల మహిళలకు చేయూతనందించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్వాక్రా మహిళలకు ఉన్న 27,600 వేల కోట్లు అప్పును మాఫీ చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఇచ్చిన హామీ మేరకు మహిళల అభివృద్ధి కోసం అన్ని పథకాలు మహిళలకు చేయూతనిచ్చే విధంగా ముఖ్యమంత్రి చేయబడుతున్నాడన్నారు. నాలుగవ విడత పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలకు 2363 మహిళా సంఘాలకు 23,311 మంది సభ్యులకు 18.52 కోట్లు మంజూరు అయిందన్నారు. ఒక్కొక్క సభ్యురాలికి 15000 ప్రకారం ఇప్పటికీ నాలుగు విడతల్లో అందించడం జరుగుతోందన్నారు. అమ్మ ఒడి, ఆసరా, విద్యా కానుక, చేయూత తదితర ఎన్నో పథకాలు మహిళల పేరు మీదే మంజూరు అవుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల పక్షపాతిగా వ్యవహరిస్తోందన్నారు. నియోజకవర్గంలో 750 కోట్లతో 26 వేల ఇల్లు నిర్మిస్తున్నామని, ఇచ్చిన హామీ మేరకు 864 కోట్లతో నియోజకవర్గం లోని 193 చెరువులకు సాగునీరు అందించడానికి పనులు జరుగుతున్నాయన్నారు. 1800 కోట్లతో జాతీయ రహదారులు నిర్మితమవుతున్నాయన్నారు. రాబోయే కాలంలో పలు పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. నూతనంగా శ్రీ సత్య సాయి జిల్లాను ఏర్పాటు చేసుకోన్నామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున చంద్రబాబు ఇతర పార్టీల పొత్తుల కోసం వెంపర్లాడుతున్నాడన్నారు. ఎవరి హయాంలో మేలు జరిగిందో ఒక్కసారి ఆలోచించి త్వరలో జరగబోయే ఎన్నికలలో వైసీపీని ఆశీర్వదించాలని కోరుతున్నామన్నారు. అనంతరం మహిళా సంఘాల ప్రతినిధులకు మెగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్లు శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, తిప్పన్న, పుడా చైర్పర్సన్ లక్ష్మీ నరసమ్మ, మూడు మండలాల పార్టీ కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయి లీలా రెడ్డి, అగ్రి బోర్డు చైర్ పర్సన్ ఆవుటాల రమణారెడ్డి, మహిళా సమైక్య అధ్యక్షురాలు కృష్ణమ్మ, కౌన్సిలర్లు సాయి గీత, సూర్య గౌడ్, పలువురు వైసిపి నాయకులు, వెలుగు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక ఫోన్‌కాల్‌తో స్పందించిన జనసేన జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్

**– సొంత ఖర్చుతో సంఘమిత్ర కాలనీ వాసులకు ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా – కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సంఘమిత్ర కాలనీలో 10 రోజులుగా తాగునీటి ఎద్దడి ఎదురుపడుతున్న కాలనీ ప్రజలు మున్సిపల్ అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న సమస్య పరిష్కారం కాలేదు. వేసవిలో అనంత ప్రజల కోసం జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టీ.సి.వరుణ్ ఉచితంగా రక్షిత మంచినీరు పంపిణీ చేశారు. ఆ సమయంలో ఏ కాలనీలో అయినా సమస్య ఉంటే ఈ నెంబర్ కు ఫోన్ చేయాలని హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేసిన విషయం విధితమే. పది రోజులుగా సంఘమిత్ర కాలనీలో నీటి సమస్య ఎదురు కావడంతో కాలనీవాసులు హెల్ప్ లైన్ నంబర్ ద్వారా జనసేన అనంతపురం అర్బన్ ఇంచార్జ్ వరుణ్ ను సంప్రదించారు. వెంటనే స్పందించిన వరుణ్ కాలనీ వాసుల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ట్యాంకర్ల ద్వారా కాలనీకి మంచినీటిని సరఫరా చేయించారు. సంఘమిత్ర కాలనీ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానని వరుణ్ భరోసా ఇచ్చారు. ఒక్క ఫోన్ కాల్ ద్వారానే స్పందించి తమ సమస్యను పరిష్కరించిన టి.సి.వరుణ్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, నగర ఉపాధ్యక్షులు సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు రాపా ధనుంజయ్, ఇండ్ల కిరణ్ కుమార్, సిద్దు, ఆవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి మేదర వెంకటేష్, హుస్సేన్, నగర కార్యదర్శిలు కుమ్మర మురళి, అంజి, సంపత్, వల్లంశెట్టి రమణ, ఆకుల అశోక్, నాయకులు విజయ్ రాయల్ పాల్గొన్నారు.



## పరిపూర్ణానంద స్వామికి ఘన స్వాగతం..

లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని లేపాక్షి నంది విగ్రహం వద్ద బుధవారం సాయంత్రం కాకినాడ శ్రీ పీఠం పీఠాధిపతి శ్రీపరిపూర్ణనందస్వామికి బిజేపి,భజరంగదళ్, విశ్వహిందూ పరిషత్ సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం ఉదయం హిందూపురం నగరంలోని దండు రోడ్డు విజయనగర కాలనీ లో 27 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ట చేశారు. ఈ ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి స్వామి విచ్చేసారని బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపిరాష్ట్ర నాయకులు రమేష్ రెడ్డి, కౌన్సిలర్ అంజలి, లేపాక్షి బిజెపి అధ్యక్షుడు నరసింహమూర్తి, బసవరాజు, పురిడి మురళీ, స్టూడియో బాబు, వేణుగోపాలు రెడ్డి, నీరు గంటి రామాంజి, గోవిందరెడ్డి,బాబు ప్రసాద్, గిరీష్,ఈశ్వర్, పవన్,శంకర తదితరులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా పోలీసుల తనిఖీలు

పలు ప్రాంతాలలో తనిఖీలు సోదాలను నిర్వహించిన పోలీసులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాలతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున వాహనాల తనిఖీలు సోదాలు నిర్వహించారు. కానిస్టేబుళ్ల నుండీ డీఎస్పీల వరకు రహదారులపైకి వచ్చారు. విజిబుల్ పోలీసింగ్, వాహనాల తనిఖీలు చేపట్టారు. డాబాలు, హెూటళ్లు, లాడ్జిలలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. డాబాలు, హెూటళ్లలో అక్రమ మద్యం నియంత్రించడానికి మరియు లాడ్జిల్లో అనుమానాస్పదులు బస చేయకుండా తగు చర్యలు తీసుకున్నారు. జిల్లా సరిహద్దుల్లో నిరంతర నిఘా ఏర్పాటు చేసి కర్నాటక నుండీ జిల్లాలోకి ప్రవేశించే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీసు అధికారులు గ్రామాల బాట పట్టారు. గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులను అధ్యయనం చేసి సమస్యలను మొగ్గ దశలో తుంచేందుకు కృషి చేస్తున్నారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పలు అంశాలపై దిశానిర్ధేశం చేశారు. గ్రామాలలో అందరూ సోదరభావంతో మెలగాలని... గ్రామాల ప్రశాంతతకు అందరూ సహకరించాలని కోరారు. పోలింగు స్టేషన్లను పోలీసు అధికారులు సందర్శించి అక్కడ ఉన్న ప్రాథమిక సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్తు, టాయ్లెట్స్, తదితరాలను పరిశీలించారు.



# చేనేత వస్త్రాలను ప్రమోట్ చేసే బాధ్యత తీసుకుంటా!!





**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మవరం పట్టుచీర ప్రపంచ వ్యాప్తంగానే కాకుండా వరల్డ్ బుక్ ఆఫ్ ది రికార్డు కూడా సాధించడం ఇక్కడ నేతన్నల పనితీరుకు నిదర్శనమని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక ఎంతోమంది గుండెపోటుతో మృతి చెందిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ధర్మవరం నియోజక వర్గంలో మృతి చెందిన పలు కుటుంబాల సభ్యులను పరామర్శించారు. అనంతరం అనంతరం చేనేత పరిశ్రమ లో ఎదుర్కొంటున్న సమస్యలు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యల పరిష్కారంపై మహిళా చేనేత కార్మికులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా కార్మికుల అడిగిన ప్రశ్నలకు సావధానంగా సమాధానమిచ్చి పరిశ్రమకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

**చేనేత కార్మికురాలు పావని:** ధర్మవరం పట్టుచీరలకు మంచి డిమాండ్ ఉంది మీరు బ్రాండ్ అంబాసిడర్గా ఉంటూ ప్రమోట్ చేస్తారా?

**.భువనేశ్వరి:-** తప్పకుండా ఒక ధర్మవరమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేతలు తయారుచేసే వస్త్రాలను ప్రమోట్ చేసే బాధ్యత తీసుకుంటానని నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. చేనేతల మహిళలతో నిర్వహించిన ముఖాముఖిలో ఆమె వారు అడిగిన ప్రశ్నలకు సమాదానాలు ఇచ్చారు. ధర్మవరం, పోచంపాడు, వెంకటగిరి పట్టుచీరలకు చేతితో నేసిన చీరలనే ప్రమోట్ చేస్తానని ఆమె పేర్కొన్నారు.

**.రాధా, చేనేత కార్మికురాలు**:-ధర్మవరం పట్టుచీరనే ధరించాలనే కోరిక లేదా?

**భువనేశ్వరి:-**ధర్మవరం పట్టుచీరే కాదు పోచంపాడు, వెంకటగిరి ఇతర ప్రాంతాలకుచెందిన పట్టుచీరలు ధరించాలని కోరిక ఉంటుంది. అయితే అవి తనకు సింపుల్గా ఉంటునే ధరించాలని కోరిక ఉంటుంది. అంతేకాని ఆ ప్రాంత ఈ ప్రాం తానికి చీరలే కట్టాలని అభిలాష లేదు.

**.సాయిజ్యోతి:-**చంద్రబాబునాయుడు సారు ఓ భర్తగా మీకిష్టమైన పట్టుచీరను మీకు ఎప్పుడైనా తీసుకొచ్చారా?

**భువనేశ్వరి:-**చంద్రబాబునాయుడు గారు లేకలేక 30 సంవత్సరాల క్రితం ఒక చీర తీసుకొచ్చారు. అది నాకు ఏ మాత్రం నచ్చలేదు. అయినా నాపై ప్రేమతో తీసుకొచ్చిన చీరను అప్పటి నుంచి ఇప్పటివరకు భద్రంగా దాచి పెట్టుకున్నా. అప్పుడప్పుడు ఆ చీరను చూసుకుని మురిసి పోతుంటా.

**రాములమ్మ:-**మాది చేనేత కుటుంబం నా భర్త చనిపోవడంతో ఆర్థికంగా చితికి పోయి పిల్లలను చదివించుకోలేని పరిస్థితిలో మీ అబ్బాయి(నారాలోకేశ్) స్పందించి మా పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా చదివిస్తున్నారు. మీకు రుణ పడిఉంటా.

**భువనేశ్వరి**:-సంతోషమమ్మ. రాష్ట్ర వ్యాప్తంగా పేద పిల్లలను గుర్తించి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా వేలాది పేదపిల్లలకు విద్యాభ్యాసం కల్పిస్తున్నాం. వీరందరు మంచివిద్యను అందించుకుని ఉన్నతస్థాయిలో ఉండటం తమకు ఆనందంగా ఉంది.

# టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటాం..

**-చంద్రబాబు అరెస్టు సమయంలో మీరు ఇచ్చిన ధైర్యం మరువలేనిది..**

**-నిజం గెలవాలి కార్యక్రమంలో నారా భువనేశ్వరి ఉద్వేగం..**

**-పరిటాల రవి ఘాట్ భువనేశ్వరి నివాళులు..**



**రామగిరి మేజర్ న్యూస్ :** మా ప్రాణం ఉన్నంతవరకు టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటామని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఆమె రాప్తాడు నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా కనగానపల్లి మండలం వేపకుంట గ్రామంలో సీనియర్ తెదేపా కార్యకర్త బెస్త నారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 15వ తేదీన నారాయణ గుండెపోటుతో మరణించారు. నారాయణ కుటుంబాన్ని ఆదుకుంటామని ఆరోజే భువనేశ్వరి హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా నారాయణ కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. భువనేశ్వరిని చూసి నారాయణ కుటుంబ సభ్యులు ఉద్వేగానికి గురయ్యారు. నారాయణ కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామగిరి మండలంలో పర్యటనలో భాగంగా మాజీ మంత్రి పరిటాల సునీత స్వగ్రామం వెంకటాపురం వెళ్లారు. అక్కడ పరిటాల ఘాట్ వద్ద నివాళు లర్పించారు. మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఘాట్ వద్ద నివాళులర్పించి పరిటాల రవితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పరిటాల రవీంద్ర పార్టీ కోసం చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమని అన్నారు. ఎంతో మంది పేదలకు అండగా నిలబడటమే కాకుండా అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. ఆయన త్యాగం ఎప్పటికీ వృథా పోదని అన్నారు. అనంతరం పోలేపల్లి గ్రామంలో తెదేపా కార్యకర్త కొంపల్లి వెంకటరాముడు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. గత ఏడాది అక్టోబర్ 13న చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక వెంకటరాముడు గుండెపోటుతో మరణించారు. ఈ నేపథ్యంలోనే భువనేశ్వరి పోలేపల్లి గ్రామానికి వచ్చి వెంకటరాముడు కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి జైలులో ఉంచినప్పుడు మా కుటుంబం ఎంతో కుంగిపోయిందని.. కానీ ఆరోజు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తెలుగువారు ఎక్కడున్నా తమకు అండగా నిలబడ్డారన్నారు. ఆయన అరెస్టును తట్టుకోలేక చనిపోయిన కుటుంబాలకు మేము ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. ఆరోజు మీరు ఇచ్చిన ధైర్యంతోనే మేము ఇప్పుడు ఇలా నిలబడ్డామని భువనేశ్వరి అన్నారు. మా ప్రాణం ఉన్నంతవరకు మీరు మాపై చూపిన ప్రేమను మరువమని ఎప్పటికీ మీకు అండగా ఉంటామని భువనేశ్వరి స్పష్టం చేశారు..

## ప్రథమ చికిత్స కేంద్రాల తనిఖీ

**- సూర్య వార్తకు స్పందన**

**బత్తలపల్లి,మేజర్ న్యూస్ :** బత్తలపల్లిలోని ప్రైవేటు ఆసుపత్రులను జిల్లా వైద్యాధికారులు తనిఖీ చేశారు. గత నెల జనవరి 25వ తారీఖున ప్రథమ చికిత్స కేంద్రాలపై నేటి దినపత్రిక సూర్య లో కథనం రావడంతో స్పందించిన అధికారులు బృందం బుధవారం ఆస్పత్రులను తనిఖీ చేశారు. తాడపత్రి రోడ్ లోని మమత ఆసుపత్రిని అందులో ఉన్న బెడ్లును వీడియోలు ఫోటోలు తీసుకెళ్లారు. మరో ప్రథమ చికిత్స కేంద్రంలో దాదాపు పదికి పైగా బెడ్లు ఉన్నాయని తెలుసుకొని అక్కడికి వెళ్ళగా ఆ నిర్వాకుడు కేంద్రానికి తాళాలు వేసుకున్నాడు. దాదాపు వారి అరగంట పాటు ప్రయత్నించినప్పటికీ కూడా ఆయన స్పందించకపోవడంతో ఇతర కేంద్రాలను తనిఖీ చేసివెళ్లారు.

## సర్వర్ సమస్యతో ఏపిజిబి

**రొద్దం, మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దమంతూరు శాఖ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో గత వారం రోజులుగా సర్వర్ సమస్యలు తలెత్తడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. బ్యాంకులో ఎలాంటి లావాదేవీలు జరపాలన్న కంప్యూటర్లు పనిచేయకపోవడంతో బ్యాంకు పని మీద వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు అసహనం వ్యక్తం చేస్తూ అక్కడ నుండి పెనుగొండ శాఖకు వెళ్లాలంటే దాదాపు 20కిలోమీటర్లు వెళ్లి తమ పనులు జరుపుకోవాలని వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా పై అధికారులు స్పందించి ఈ సమస్యను త్వరత గతిన పరిష్కరిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

## నెమలి మృతి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని పాపిరెడ్డి పల్లి వద్ద ఉన్న గ్లోవీస్ కంపెనీ వద్ద గోడకు ఢీకొని నెమలి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. కుక్క తరుముకు రావడంతో కుక్క బారి నుంచి తప్పించు కోవడానికి ప్రయత్నం చేయగా ఎగిరే క్రమంలో గోడకు బలంగా నెమలి ఢీకొంది. దీంతో తలకు గాయమై మృతి చెందగా స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అడవులకు నిప్పు పెడుతుండడంతోనే ప్రజల్లోకి జంతువులు వచ్చేస్తున్నాయి. అక్కడికి చేరుకొని మృతి చెందిన నెమలిని ఫారెస్ట్ సిబ్బంది కార్యాలయానికి తరలించారు.

## ఘనంగా అక్షరాభ్యాసం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సోమందేపల్లి లోని సరస్వతి విద్యా మందిరంలో బుధవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతి విద్యా మందిర్ ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో అక్షర భ్యాసం కార్యక్రమం జరిగింది. వేద పండితులు చిన్నారులతో బీజాక్షరాలు దిద్దించి అక్షర భ్యాసం నిర్వహించారు. పాఠశాలలో ప్రత్యేక పూజలు చేపట్టి ప్రసాదాలు పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున చిన్నారులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని డీ.చెర్లోపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బాబా డాక్టర్. అంబేద్కర్ విగ్రహం నూతనంగా ఏర్పాటు చేయడానికి భూమి పూజ చేశారు. ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివ ముఖ్య అతిథిగా పాల్గొనగా గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన చేత భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ శివ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ఇక్కడ కూడా గ్రామస్తుల సహకారం ఎంతో గొప్పది అన్నారు. ఈ విగ్రహం ఏర్పాటు త్వరగతిన పనులు పూర్తి చేసి కార్యక్రమాన్ని చేపడతామన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య అధ్యక్షుడు మద్దెలచెరువు మల్లి, హ్యాండ్ బాల్ సెక్రెటరీ శివశంకర్, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలేపల్లిలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట



**రామగిరి మేజర్ న్యూస్ :** పోలేపల్లి లో మూడు రోజులుగా రేణుక ఎల్లమ్మ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది బుధవారం అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు అమ్మవారి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడిన పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయం

## ప్రజలకు వాహనదారులకు సేవలు సులభతరం

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్షన్ కార్యాలయం ఏర్పాటు చేయడం పట్ల ప్రజలకు వాహనదారులకు సేవలు సులభతరం అవుతాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో ఎంవిఐ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. తదుపరి రవాణా శాఖ ఉన్నతాధికారులు జిల్లా రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి, ఎంబీఐ వరప్రసాద్ శివప్రసాదులచే ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధర్మవరం డివిజన్లో ఎన్.వి.ఐ కార్యాలయం ఏర్పాటు కోసం ప్రజలు ఏళ్ల తరబడి వేచి చూడడం జరిగిందన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు ఈ కార్యాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ వాహనాల రిజిస్ట్రేషన్ వాటికి వెళ్లాలంటే ఆర్టీవో కార్యాలయం కదిరిలో ఉండటం వలన చాలా దూరం ప్రయాణించాల్సి ఉండేదని తెలిపారు. ప్రజలు వాహనదారుల దృష్టిలో ఉంచుకొని తాను ప్రభుత్వంతో చర్చించి ఈ అవకాశాన్ని కల్పించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ ఎంబీఐ కార్యాలయ ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. తొలుత వారంలో బుధవారం, శుక్రవారంలో వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, రెన్యువల్, వాహనాల రిజిస్ట్రేషన్, వాహనాల ఎఫ్సి లతోపాటు పలు సేవలను పొందవచ్చునని తెలిపారు. ధర్మవరం పట్టణాన్ని మరింత అభివృద్ధి పరుస్తారని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి తో పాటు 40 వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## అమడగూరు ఎస్ఐగా మక్బూల్ బాషా

అమడగూరు, మేజర్ న్యూస్ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బదిలీల్లో భాగంగా తలుపుల ఎస్ఐగా పనిచేస్తున్న మక్బూల్ భాష అమడగూరు ఎస్ఐగా నియమించినట్లు సమాచారం. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ బలరాం కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు . ఎన్నికలు సంఘం ఆదేశాల మేరకే ఈ బదిలీలు చేపట్టినట్లు తెలిసింది.

## మునిసిపల్ కమిషనర్‌కు వినతి



కదిరి, మేజర్ న్యూస్ :పట్టణంలోని మున్సి పల్ కార్మికులకు సమ్మె సందర్భంగా హామీలకు జీవోలు విడుదల చే యాలని కోరుతూ బుధవారం మునిసి పల్ కమిషనర్ కిరణ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సంబంధిం చిన సమస్యలు ప రిష్కరించాలని గత నెలలో 16 రోజుల పాటు సమ్మె జరిగిం దన్నారు. అప్పటిలో రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ కార్మికు లకు ఇస్తున్న హెల్త్ అలవెన్స్ వేతనంతో కలిపి చెల్లిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అదేవిధంగా మట్టి ఖర్చులు, సంక్రాంతి పండుగకు ప్రతి కార్మి కునికి 1000 రూపా యలు ఇస్తామని, అదేవిధంగా సమ్మె కాలాన్ని ఎటువంటి షరతులు లేకుండా జీతం ఇస్తామని హామీలు ఇచ్చినప్పటికీ ఇంతవరకు జీవోలు ఇవ్వలేదన్నారు. ఇప్ప టికైనా రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చిన హామీ లకు జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిరుపా లు, బాలకృష్ణ, జనా ర్ధన, నరసింహమూర్తి, రాజు, చెన్న కృష్ణ , కృష్ణ కుమార్, తోపాటు సిఐటియు నాయకులు జగన్మోహన్, రామ్మో హన్, ముస్తాక్, తదిత రులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరి పర్యటనను విజయవంతం చేయండి: జడ్పిటిసి ఉమేష్



అగళి మేజర్ న్యూస్: నేడు గురువారం మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ మండలం దీన్నె హట్టి గ్రామానికి నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా శ్రీమతి నారా భువనేశ్వరీ విచ్చేయుచున్న సందర్భంగా మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అగళి తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి ఉమేష్ తెలిపారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక చనిపోయిన గుడిబండ మండలం దీన్నెహ ట్టి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని స్వర్గీయ ముత్తప్ప కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడానికి నేడు గురువారం ఉదయం 10 గంటలకు గ్రామానికి విచ్చేస్తున్నట్లు జడ్పిటిసి తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు ముఖ్యంగా మహిళలు , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ వీరాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా స్వాగతం పలకాలని జడ్పిటిసి ఉమేష్, సర్వేయర్ హనుమంతరాయప్ప, ఇరిగేపల్లి శ్రీనివాస్,హనుమనపల్లి భూతరాజ్ శివన్న లు కోరారు.

## ప్రభుత్వ ఉద్యోగుల నిరసన ప్రదర్శన



పుట్టపర్తి మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు నల్ల రిబ్బన్లు ధరించి సమస్యలు పరిష్కరించాలి అంటూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం ఉద్యోగులు మరియు పెన్షనర్ల విషయం చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ తాసిల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ లింగా రామ్మోహన్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చి ఐదు సంవత్సరాలు గడిచినా కూడా ఉద్యోగులు, పెన్షనర్లకు ఇవ్వాల్సిన డిఏ ,పిఆర్సి తో పాటు ఇతర బెనిఫిట్స్ ఇవ్వలేదన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ ఉద్యమ కార్యాచరణలో భాగంగా తాసిల్దార్ కార్యాలయం తాసిల్దార్ వేణుగోపాల్ కు వినతిపత్రం అందజేశారు.

## ఘనంగా స్వామివార్ల కళ్యాణోత్సవం



రొళ్ల, మేజర్ న్యూస్ :రొళ్ల మండలంలోని సుప్రసిద్ధ పురాతన చారిత్రక ఆద్యాత్మిక మహాక్షేత్రమైన రత్నగిరిలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల బ్రహ్మరథోత్సవములో భాగంగా నేడు స్వామి వార్ల కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. స్వామి వార్ల మూలవిరాట్ కు అర్చకులు అలంకరణ చేశారు. ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ వారు కళ్యాణోత్సవంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు మహామంగళరాతి అందించారు. అన్నదానం నిర్వహించారు.

# తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏపీ జెఏసి నిరసన

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద బుధవార ఏపీ జేఏసీ నాయకులు తహసి ల్దార్ కార్యాలయం వద్ద , ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షన ర్ల సమస్యల సాధనకై నిరసన వ్యక్తం చేసి, తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక ,పెన్షనర్లకు ఐఆర్ 30శాతం ప్రక టించాలని, పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయి లను వెంటనే విడుదల చేయాలని ,కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెం ట్ చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని , ఉద్యోగులకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ,పాత పెన్షన్ విధా నాన్ని పునరుద్ధరించాలని, ఉపాధ్యా యులకు ప్రవేశపెట్టా లనుకుంటున్న అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని ,117 జీవోను రద్దు చేయా లని, పెన్షనర్లకు అడిష నల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ అమలు చేయా లని ,నగదు రహిత వైద్యాన్ని అందించాలని, ప్రభుత్వ పంచాయతీ రాజ్ టీచర్ల ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని ప్రతి నెల జీతాలు పెన్షన్లు ఒకటో తారీకునే, చెల్లించాలని డిమాండ్ చేశారు . కార్యక్రమంలో చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, యుటిఎఫ్ సత్యసాయి జిల్లా




ట్రెజరర్ డి .శ్రీని వాసులు, పెన్షనర్ల సంఘం ఆత్మారెడ్డి, శివారెడ్డి , ఎన్జీవో నాయకులు రమేష్ , మహబూబ్ బాషా, పిటిడి నాయకులు, నబి రసూల్, శంకర్ ,మున్సిపల్ ఉద్యోగులు ఆంజనేయులు, కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం, ముస్తఫా, హరి, ఏపీ జిఈ ఉద్యోగులు రామాం జులు, దేవుల నాయక్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శుభ కార్యాక్రమాల్లో పాల్గొన్న రఘువీరారెడ్డి

రొళ్ల, మేజర్ న్యూస్ :మాజీ మంత్రి మాజీ ఏపీపీసీసీ అధ్యక్షులు ప్రస్తుత సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్ తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జడ్పిటిసి సభ్యుడు బి.అనంతరాజు ఇరు పార్టీకి చెందిన నాయుకులు వేర్వేరుగా పలు శుభ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల పరిధిలోని రోళ్ళకొండ గ్రామంలో నరసింహప్ప కోడలు దివ్య శ్రీమంతం కార్యక్రమానికి స్థానిక లక్ష్మి ప్యాలెస్ లో జరిగిన వన్నార్లహళ్లి ప్రకాష్ కూతురు మౌనిక వివాహ వేడుకల్లో హాజరయ్యారు ఈ సందర్భంగా వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.అనంతరం మండల కేంద్రంలోని ఎం.గోవిందయ్య శెట్టి నూతనంగా నిర్మించిన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శుభ వేడుకలకు హాజరైన వారికి పూలమాలవేసి శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు దాసిరెడ్డి టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌడప్ప గుడిబండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు.అగళి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకేష్.కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు అన్వర్.తెదేపా నియోజకవర్గ అధ్యక్షుడు బాలకృష్ణ.మాజీ జెడ్పిటిసి సన్నతిమ్మప్ప మాజీ సర్పంచ్ నాగరాజు పాండురంగారెడ్డి గంగారమ్ దాసేగౌడ్ అవినకుంట సతీష్ రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపానుంచి 30 కుటుంబాలు టిడిపిలో చేరిక..

పుట్టపర్తి మేజర్ న్యూస్: కొత్తచెరువు మండలంలోని తిరుమల దేవరపల్లి పంచాయతీ పరిధిలోగల మైలేపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. బుధవారం సాయంత్రం పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మైలపల్లి గ్రామానికి చెందిన శివయ్య, వెంకటరమణ,ఆధ్వర్యంలో వెంకటరమణ, సాయి, నారాయణస్వామి,శివ, మాధవ,బసప్ప, లక్ష్మీదేవి, అలవేలమ్మ, ప్రసాద్,కృష్ణవేణి, ఆదినారాయణ,తిరుపాలు, చంద్రుడు, గంగాద్రి, వెంకటేష్, వెంకట్ రాముడు, అనూష, రాజ్ కుమార్, శీన తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోకి చేరిన వారికి అన్ని విధాలుగా అండదండలు అందిస్తామని, బీసీ.ఎస్సీ. ఎస్టీ. అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తోందన్నారు. చట్టసభలలో వారికి అన్ని విధాలుగా అవకాశాలు కల్పించి, రాజకీ



యంగా ఆర్థికంగా వారు ఎదుగుదలకు తెలుగుదేశం పార్టీ చేయూతని అందిస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వము ఏర్పడి ఐదు సంవత్సరాలు అవుతున్న రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను పక్కకు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించి పాత కొత్త అనే బేద అభిప్రాయాలు లేకుండా అందరిని సమానంగా చూడడం జరుగుతుందన్నారు.

## గ్రామీణ కార్మిక బంద్‌ను జయప్రదం చేయండి

తనకల్లు, మేజర్ న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతు సంఘాల తీర్పు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడు తున్న గ్రామీణ కార్మిక బందును జయప్రదం చేయాలని మండల భారత కమ్యూనిస్టు పార్టీ మండల కన్వీనర్ రెడ్డప్ప, రైతు సంఘం నాయకులు ఇక్బాల్, చౌడప్ప, కరీముల్లా పిలుపు నిచ్చారు. రైతు పండించిన పంట కు గిట్టు ధర కల్పిం చాలని కేరళ రాష్ట్రంలో రైతుల కోసం ప్రవేశ పెట్టిన రైతు విముక్తి చట్టాన్ని అమలు పరచాలని ప్రతి రైతుకు పంట సహా యం అందించాలని, బ్యాంకుల్లో ఉన్న రుణాలన్నిటిని మాఫీ చేసి రీ షెడ్యూల్ రుణాలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో రైతుల కోసం కార్మికుల కోసం కర్షకుల కోసం ఈ నెల 16న రాష్ట్ర బందు చేపడుతు న్నామని తెలిపారు. 60 సంవత్సరములు నిండిన ప్రతి రైతుకు పెన్షన్ ఇవ్వాలని, స్వామినాథన్ కమిషన్ ప్రకారం భూమిలేని రైతులకు భూ పంపిణీ చేపట్టాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ ఆపాలని, రైతు మీటర్లకు మోట ర్లు బిగించే ప్రక్రియను ఆపాలని, ఎన్నో ప్రాణ త్యాగాల తర్వాత సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేశారని వాటిని పునరుద్ధరించాలన్నారు. కావున మండలం లోని రైతులు కార్మి కులు, కర్షకులు 16న జరిగే బందులో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు.



## 16 న భవన నిర్మాణ కార్మికుల సమ్మె..

ఓబులదేవర చెరువు, మేజర్ న్యూస :
భవన నిర్మాణ కార్మి కులు ఈనెల 16 జరిగే సమ్మెకు కార్మికులు 8 గంటలకు ఐటిఐ గ్రౌండ్ లోకి ప్రతి ఒక్కరూ రావాలని తెలియ జేస్తూ మన సమస్యల కోసం చర్చించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అధ్యక్షులు కేశవ, మండల కార్యదర్శి రవి, సూరి , నరసిం హులు, గంగాదేవి, మని, చాంద్ బాషా తెలిపారు. ప్రతి ఒక్క రు కూడా అందరూ పాల్గొనాలని సిఐటి యు మండల కార్య దర్శి శ్రీ రాములు, అధ్యక్షులు కుల్లాయ ప్ప మాట్లాడుతూ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.



# విద్యార్థులు సంస్కృతి, సాంప్రదాయాలు అలవర్చుకోవాలి

**- విద్యార్థులు సెల్‌ఫోన్‌కు బానిస కాకూడదు**
**- విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన నారా భువనేశ్వరీ**

కదిరి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు దశ నుండే దేశ సంస్కృతి, సాంప్రదాయాలు అలవర్చుకోవాలని తెదేపా అధినేత నారాచంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరీ విద్యార్థులకు సూచించారు. బుధవారం నిజంగెలవాలి యాత్రలో భాగంగా కదిరి రూరల్ మండలంలోని హరీష్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులతో నారా భువనేశ్వరీ ముచ్చటించారు. మొదటగా పాఠశాల నందు నిర్వహించిన సరస్వతి పూజా కార్యక్రమంలో నారా భువనేశ్వరీ పాల్గొన్నారు. అక్కడే విద్యార్థులనుద్దేశించి నారా భువనేశ్వరీ మాట్లాడుతూ గురువులు దేవుళ్లతో సమానమని, వారిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థులపై ఉందన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా



చక్కగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో ఉన్నత చదువులు చదివి ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలని సూచించారు. క్రీడలలో సైతం రాణిస్తే మానసిక ఉల్లాసంతో కలిగి ఉంటారని తెలిపారు. తాను కూడా చిన్నప్పుడు క్రీడలు బాగా ఆడానని తెలిపారు. ఆధునిక సమాజంలో టెక్నాలజీని ఉపయోగించుకోవాలని, అయితే విద్యార్థులు



సెల్‌ఫోన్‌కు బానిస కాకూడదని తెలియజేశారు. విద్యార్థులకు పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు. అంతకు ముందు పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఎస్ కిరణ్ నారా భువనేశ్వరీకి పుష్పగుచ్ఛం అందజేసి, సన్మానించారు. కార్యక్రమంలో తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్, ఎమ్మెల్సీ అనురాధ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# కదిరి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

## - డాక్టర్ వైయస్సార్ అర్బన్ పిహెచ్‌సిని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి మున్సిపాలిటీ లని 13 వార్డు పరిధి లోని బేరిపల్లి ( నిజాం వలి కాలనీ) నందు నూతనంగా నిర్మించిన డాక్టర్ వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దారెడ్డి ప్రారంభిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన తర్వాత వైద్య రంగంలో విప్లవా త్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతంలో గల ప్రతి సచివాలయం పరిధిలో హెల్త్ సెంటర్లను అందు బాటులోకి తీసుకువ చ్చారని, అలాగే పట్టణ ప్రాంతంలో కదిరి మున్సిపాలిటీకి సంబం ధించి నాలు గు వైపులా నాలుగు డాక్టర్ వైయ స్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసుకు న్నామని, ఇందులో నేడు నాలుగవ డాక్టర్ వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ప్రారంభించు కుంటున్నామన్నారు. నేటితో మున్సిపాలిటీ నందు పూర్తిస్థాయిలో ఆధునికమైన పరిక రాలతో హెల్త్ సెంటర్లు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈ కేంద్రాల్లో క్వాలిఫైడ్ డాక్టర్లను ఏర్పాటు చేసి, అనేక జబ్బులకు చికిత్స చేయడంతో పాటు, అవసరమైన వారికి రక్త పరీక్షలను కూడా నిర్వహించచడం జరుగుతుందన్నారు. నాడు నేడు కార్యక్ర మం ద్వారా ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రతి ఆరోగ్య కేంద్రా లను అత్యాధునికమైన వసతులతో కూడిన భవన నిర్మా ణాలైతేనేమి,



పనిముట్లైతేనేమి, ఆసుపత్రి ఫర్నిచర్ అయితేనేమి నూతన హంగులతో కూడిన అత్యాధునికమైన వసతులతో ప్రజలకు అందుబాటు లోకి తీసుకువచ్చి ప్రతి పేద వాడికి కార్పొరేట్ సాయి వైద్య సేవలు అందించాలన్న లక్ష్యం తో ప్రభుత్వ వైద్యశా లలను ఆధునికీకరణ చేపట్టారన్నారు. దివం గత నేత డాక్టర్ వైయ స్ రాజశేఖర్ రెడ్డి గారు చేపట్టిన 108, 104 వాహన సర్వీసులను తెలుగుదేశం పార్టీ మూలన పడేసిందన్నారు. జగనన్న అధికారం లోకి వచ్చిన వెంటనే 108, 104 సర్వీసు లను పునరుద్ధరించి అవసర సమయంలో డయల్ చేసిన పది నిమిషాల వ్యవధిలోనే 108 వాహనం మన ముందు నిలిచే విధం గా ప్రణాళికలు రచిం చారన్నారు. జగనన్న సహకారంతో ఈనాడు మనం ఇంత అద్భుతమైన భవనాలు నిర్మించుకొని అత్యాధునికమైన వైద్య సేవలను ప్రజలకు అందుబాటు లోకి తీసుకురా గలుగుతున్నామన్నారు.
నిరంతరం ప్రజల కోసం ఆలోచిస్తూ ప్రజా నాయకుడిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయే జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నజీము న్నీసా సాదిక్, కమిషనర్ కిరణ్ కుమార్, వైస్ చైర్మన్ గంగాదేవి, కౌన్సిలర్లు, రంగారెడ్డి, కృపాకర్ రెడ్డి, రాంప్రసాద్, వైఎస్ఆర్సిపి నాయ కులు ప్రణీత్ కుమార్ రెడ్డి, నూరుల్లా,ఇతర నాయకులు, మున్సిపల్ అధికారులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దుద్దుకుంట

**- ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**



నల్లమాడ మేజర్ న్యూస్ :పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తన ఎన్నికల ప్రచారా న్ని బుధవారం ప్రారం భించారు. మొదటగా మండలంలోని చారు పల్లి గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆల యంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి అపర్ణ లు స్వామివారి ప్రత్యేక పూజలలో పాల్గొన్నా రు. రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేప ట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, జగనన్న పేదలకు చేసి న మంచి, తాను పుట్ట పర్తి ఎమ్మెల్యేగా నియో జకవర్గంలో చేపట్టిన అభివృద్ధి తమను తిరిగి గెలిపిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే రాక సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలుక గా, మహిళలు ఎమ్మె ల్యే దంపతులకు హారతుల పట్టి ఘనస్వాగతం పలికారు. నియో జకవర్గ వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్త లు, ఎంపీటీసీ లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సేవాలాల్ మార్గం అనుసరణీయం..

**- ఉత్సావాల్లో పాల్గొన్న మంత్రి ఉషశ్రీ చరణ్**
**- ట్రస్టు అధ్యక్షులు జగన్నాథ్ రావు**

గుత్తి, మేజర్ న్యూస్ : బంజారాలు సెవాలాల్ చూపిన మార్గాన్ని అనుసరించాలని సెవాలాల్ ట్రస్టు ఆధ్యుక్షుడు జగన్నాథ్ రావు సూచించారు. సేవాఘడ్ లో సంత్ సెవాలాల్ మహరాజ్ 285జయంత్సోవాలను బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మంత్రి ఉషశ్రీ చరణ్, ట్రస్టు ఆధ్యక్షలు జగన్నాథ్ రావు, ఉపాద్యాక్షుల కేశవనాయక్, కొశాధికారి రవీంద్ర నాయక్, జనరల్ సెక్రటరి టిటిడి బోర్డు మెంబర్ అశ్వర్థనాయక్, బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్, యస్ కమీషన్ మెంబర్ వడిత్య శంకర్ నాయక్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ఆధ్యుక్షుడు మాట్లాడుతూ సేవాఘడ్ ను పవిత్ర క్షేత్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. పితాధిపతి రమేష్ గురుజీ, మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ సేవాఘడ్ పవిత్ర క్షేత్రం అన్నారు. జాతి పురోగతి చెందాలాంటే సంప్రదాయ పద్దతులను ఆధునిక విధానాన్ని కలగలపి జీవించాలని సూచించిన మహనీయుడు సంత్ సెవాలాల్ మహారాజ్ అన్నారు.

**ప్రత్యేక పూజలు :** సేవాఘడ్ లో స్వామి, అమ్మవారికి బుధవారం వేకువజామున అలయ ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్ స్వామి వారికి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ట్రస్టు ఆధ్యక్షలు జగన్నాథ్ రావు, కేశవనాయక్, రవీంద్ర నాయక్, అశ్వర్థనాయక్ ఆద్వర్యంలో దూపదీప నైవేద్యంతో వేదమాత్రల



తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగించారు. సెవాలా ల్ మాలదారులు స్వామి వారికి ఇరుముడులు సమర్పించి పూజలు చేశారు. గురువారం మాత జగధాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి వంద మంది యువతలతో బోనాలు సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, రామచంద్ర నాయక్, శేఖర్ నాయక్, వెంకటరమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.సేవాఘడ్ లో మంత్రి ప్రత్యేక పూజలు : మండలంలో సేవాఘడ్ లో బుధవారం జరిగిన సెవాలాల్ జయంత్సోవాలు మంత్రి ఉషశ్రీ పాల్గొన్నారు. మంత్రికి ట్రస్టు సభ్యులు జగన్నాథ్ రావు స్వాగతం పలికారు. అనంతరం అమ్మ మాతజగధాంబ సెవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు కుంకుమార్చన మంగళహారతులు ఇచ్చారు.

# ఇంటర్ ప్రాక్టికల్స్‌కు 74 మంది గైర్హాజరు..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు బుధవారం 51 కేంద్రాల్లో జరిగాయని ఇంటర్మీడియట్ పరీక్షల విభాగం కన్వీనర్ వెంకటరమణ నాయక్ తెలిపారు. ఉదయం జరిగిన ప్రాక్టికల్స్ పరీక్షలకు 2058 మందికి గాని 2011 విద్యార్థులు హాజరయ్యారని, 47 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం జరిగిన ప్రాక్టికల్స్ పరీక్షలకు 1771 మంది కి గాను 1739 మంది హాజరయ్యారని, 32 మంది విద్యార్థులు గైరాజ రాయారని ఆయన తెలిపారు. జిల్లా పరీక్షల విభాగం కన్వీనర్ 8 కేంద్రాలను తనిఖీ చేశారు. డిఈసి సభ్యులు 11 పరీక్ష కేంద్రాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు 8 పరీక్ష కేంద్రాల్లో తనిఖీ చేసినట్లు తెలిపారు. మొత్తం 27 కేంద్రాల్లో తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు.

# మున్సిపల్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించండి

- సిఐటియు నాయకులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దీర్ఘకాలికంగా ఉన్న మున్సిపల్ వర్కర్ సమస్యలను పరిష్కరించాలని, కార్మికులు పడుతున్న కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ సిఐటియు నాయకులు కమిషనర్ రాముకుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నందు వారు నిరసన తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ షరతులు లేకుండా సమ్మె కాలం జీతాన్ని క్లీన్ ఎన్వార్డుమెంట్ వర్కర్స్, నాన్ పిహెచ్ వర్కర్స్, లతోపాటు కోవిడ్, వరదలు, కొత్తగా తీసుకున్నవారు, క్రాఫ్ట్ డ్రైవర్లు, ఎంఎంఆర్లకు వెంటనే చెల్లించాలని, వేతనాలు 21 వేల రూపాయల నుండి 24,500 వేతనాలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్, ఎక్స్గ్రేషియా, మట్టి ఖర్చులు, సంక్షేమ పథకాలు, పర్మినెంట్ కార్మికులకు సరెండర్ లీవులు, ఎకౌంట్లకు సంబంధించిన జీవోలను జారీ చేయాలని, వేయి రూపాయలు కానుక, స్కూల్ స్లిప్పర్స్, బకాయి జీతాలు చెల్లింపులకు సత్వరమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంజనీరింగ్ కార్మికులకు 18,500 జీతం చెల్లించాలని, ఇటీవల కార్మికులు సమ్మె చేసిన సందర్భంలో సమ్మె కాలం జీతం చెల్లిస్తామని హామీ ఇచ్చినా కూడా ఇంతవరకు నెరవేర్చలేకపోవడం దారుణమని తెలిపారు. సర్టిఫికెట్స్ ఉన్నవారికి చేస్తున్న పని ఆధారంగా జీతాల చెల్లింపుతో పాటు క్లాస్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి వెంటనే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, బాలాజీ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాబు, ముకుంద, ప్రసాద్ లతోపాటు చెన్నకేశవులు ఓబులప్ప, చంద్రశేఖర్, ఇంజనీరింగ్ యూనియన్ నాయకులు అద్ర మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు అక్షరాభ్యాసం




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాయి నగర్లో గల సూర్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో వసంత పంచమి సందర్భంగా మూడు సంవత్సరాలనుండి ఐదు సంవత్సరాల విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం నరేంద్రబాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వసంత పంచమి అతి పవిత్రమైన రోజు అని, ఈరోజును సరస్వతీ దేవిని ఎంత భక్తితో పూజిస్తే, అంత విద్య లభిస్తుందని తెలిపారు. సరస్వతిని పూజించడం వల్ల ప్రతి రంగంలో విజయం లభిస్తుందని తెలిపారు. బాసరలో కొన్ని లక్షల మంది పిల్లలకు నేడు అక్షరాభ్యాసం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళావతి, ప్రభావతి, జ్యోతి, హేమ, సునీత, సుమియా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**ఘనంగా జరిగిన వసంత పంచమి వేడుకలు :** పట్టణంలోని కాగితాల వీధిలో గల ప్రణవ సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో వసంత పంచమి వేడుకలను ఉపాధ్యాయుల, విద్యార్థుల నడుమ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో రెండు నుండి మూడు సంవత్సరాలు గల పిల్లలకు అక్షరాభాష కార్యక్రమాన్ని అర్చకులు ద్వారా నిర్వహించారు. అనంతరం హెచ్ఎం ఆదిలక్ష్మి మాట్లాడుతూ సరస్వతి దేవుని పూజిస్తే భవిష్యత్తులో చదువుకు మంచి విజయవంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మారుమోగిన గోవింద నామస్మరణం

-కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం





**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్తిలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమం బుధవారం కన్నులపండుగ జరిగింది. వందలాది మంది భక్తుల గోవింద నామస్మరణతో కుందుర్పి కిటకిటలాడింది. ప్రతి సంవత్సరం ఆనవాయితిగా వారం రోజులు పాటు జరిగే వెంకటేశ్వర స్వామి బ్రహ్మ రథోత్సవాల్లో భాగంగా బుధవారం మాగసిద్ధ పంచమి రథసప్తమి మధ్యాహ్నం సమయంలో రథం ముందు అలయధర్మకర్త సత్యానారాయణశాస్త్రి ఆధ్వర్యంలో వేదపండితులు మంత్రోత్సరణల మధ్య రథంగ హోమం నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వరస్వామి రథోత్సవాన్ని లాగి రథంపై అరటిపండ్లు, పూలనువిసిరి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. దూలోస్తవంలో భాగంగా రాత్రి 11గంటలకు మార్కెట్, బ్యాంక్ సర్కిల్ మీదుగా గ్రామ ప్రధానవీధుల గుండా జమ్మిచెట్టువరకు స్వామివారి ఉత్సవ విగ్రహాలతో కూడిన రథోత్సవాన్ని ప్రజలు లాగారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు, వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరిలు వేరు, వేరు సమయలలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి గ్రామ సర్పంచ్, మారుతీశ్వరి రామమూర్తి, మండల ఉపాధ్యక్షురాలు శ్రీలక్ష్మి అజయ్ బాబు, ఎంపిటిసి గంగమ్మ, హనుమంతరాయుడు, ధర్మకర్త, ఆలయ పూజారులు స్వాగతం పలికారు. వెంకటేశ్వర సేవట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హనుమంతు, ఎంపీడీవో చంద్రశేఖర్, జడ్పీటీసీ రాధాస్వామి, మండల ఉపాధ్యక్షులు భీంరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కుందుర్పి ఎస్ఐ వెంకటస్వామి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# భారత జవాన్లకు ఘన నివాళులు

**కనేకల్, మేజర్ న్యూస్ :** పుల్వామా దాడల్లో వీర మరణం పొందిన భారత జవాన్లకు కనేకల్ లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులచే మరియు ఉరవకొండ రోడ్డు యూత్ ఆధ్వర్యంలో బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బస్టాండ్ నుండి దిగువ గేరి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు భారతీ మాట్లాడుతూ. పుల్వామా దాడుల్లో అసువులు బాసిన జవాన్లకు వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రతి ఏటా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మాత్రమే కాకుండా యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువత దేశమంతా వాలెంటెన్స్ డే జరుపుకుంటున్న తరుణంలో కనేకల్ విద్యార్థులు యువత మాత్రం భారతదేశము కోసం మన భద్రత కోసం అసువులు బాసిన వీర జవాన్లకు నివాళులర్పించడం విశేషం. విద్యార్థి దశ నుండే దేశం పైన భక్తి భావం పెంపొందించుకోవాలని సూచించారు. చదువులు ఒకటే కాకుండా దేశభక్తి పైన కూడా విద్యార్థులకు అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉరవకొండ రోడ్డు యూత్. లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# షేర్ మార్కెట్ పెట్టుబడిపై అవగాహన సదస్సు

- ప్రిన్సిపాల్ డా. కే ప్రభాకర్ రెడ్డి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** షేర్ మార్కెట్ పెట్టుబడిపై విద్యార్థులకు చక్కటి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగిందని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కే. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, వక్త డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కామర్స్ విభాగం పుష్పావతి ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించామని తెలిపారు. విద్యార్థి దశ నుండి పెట్టుబడి పెట్టడం వలన విద్యార్థులకు చక్కటి అవగాహన పెంపొందించుకుంటారని తెలిపారు. డిజిటల్ మార్కెట్ వాటాలలో, డిఫెన్స్ లలో, మార్కెట్ బుల్ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడం ద్వారా, తక్కువ కాలంలోనే ఎక్కువ లాభాలు పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ త్రివేణి, అధ్యాపకులు కిరణ్ కుమార్, షమీవుల్ల, చిట్టెమ్మ, గోపాల్ నాయక్, భువనేశ్వరి, సరస్వతి, ఆనందు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలపై చర్యలు గైకొనండి..

-ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు పరిమితికి మించి అధిక సంఖ్యలో విద్యార్థులను పాఠశాలలకు బస్సులలో పంపడము లో ప్రమాదాలు జరుగుతాయని వెంటనే చర్యలు గైకొరాలని కోరుతూ ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య, జిల్లా అధ్యక్షులు జగదీష్ వన్ టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో నడుపుతున్న బస్సులకు అన్ని పర్మిట్లు ఉన్నాయా, లేదా, బస్సు కండిషన్ ఎలా ఉంది అన్న విషయాలపై వెంటనే విచారణ జరపాలని, ప్రభుత్వ నియమ నిబంధనలకు ఉల్లంఘిస్తూ వ్యాపారమే ధ్యేయంగా నేడు పాఠశాలలు నడుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ జిల్లా కార్యదర్శి సాయికిరణ్, ఉపాధ్యక్షులు జైపాల్, యాసిన్, గణేష్, హేమాద్రిపాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు గైకొనండి - ఏఐఎస్ఎఫ్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములో ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా నడుపుతున్నారని అటువంటి పాఠశాలలపై చర్యలు గైకొనాలని ఎంఈఓ గోపాల్ నాయక్ కు ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు శివ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రనవసాయి ప్రైవేటు ప్రైవేట్ స్కూలు ఇష్టానుసారంగా నిబంధనలు ఉల్లంఘించి నడుపుతున్నారని తెలిపారు. అర్హత గల ఉపాధ్యాయులను చదువుకు ఉపయోగించకుండా క్వాలిఫైడ్ లేని టీచర్లను బోధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు ప్రదీప్, రాజా, మహేష్, ప్రవీణ్, పవన్ తదితరులు ఉన్నారు.

# ఆలయ ధర్మకర్తల మండలి ఏర్పాటుకు ప్రకటన విడుదల



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ధర్మకర్తల మండలి కమిటీ ఏర్పాటుకు దేవదాయ ధర్మదాయ శాఖ ఒక ప్రకటన విడుదల చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కె. విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం ప్రకటనకు సంబంధించి వివరాలను ఆలయాధికారి వెల్లడించారు. 2024 ఫిబ్రవరి 13 వ తేదీన ధర్మకర్తల మండలి బోర్డు ఏర్పాటుకు దేవదాయ శాఖ కర్నూల్ కార్యాలయం నుంచి ఉప కమిషనర్ ప్రకటన విడుదల చేసినట్లు పేర్కొన్నారు. హిందూ దేవాలయ సనాతన ధర్మాలను పాటించే అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ధర్మకర్తల మండలి సభ్యుని ఎన్నికకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రకటన వెలువడిన 20 రోజులలోపు తమ దరఖాస్తులు ఉప కమిషనర్ దేవదాయ శాఖ, కృష్ణానగర్, కర్నూలు చిరునామాకు పంపవలెనని సూచించారు. మరిన్ని వివరాల కోసం పెన్నహోబిలం ఆలయ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. విజయకుమార్ ఉరవకొండ నియోజకవర్గం ప్రజలను కోరుతున్నట్లు తెలిపారు.





# నిజం గెలవాలి..



## నారా భువనేశ్వరి పర్యటన దృశ్యమాలిక















# నారా భువనేశ్వరికి అఖండ స్వాగతం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ధర్మవరంలో నిర్వ హిస్తున్న నిజం గెలవాలి యాత్ర కార్య క్రమానికి వెళుతూ మార్గ మధ్యలో బుధ వారం పెద్ద ఎత్తున తరలివచ్చిన తెలుగు దేశం పార్టీ నాయకులు అభిమానులు ప్రజలు ఆమెకు అపూర్వ స్వా గతం పలికారు. చంద్ర బాబు నాయుడు అరె స్టు రిమాండ్ సందర్భం గా కలత చెంది మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరా మర్శించి వారికి పార్టీ తరఫున భరోసా కల్పిం చి బాధిత కుటుం బానికి ఆర్థిక సాయం అందించడానికి చేపట్టిన నిజం గెలవాలి. ఈ కార్య క్రమానికి జిల్లాలో పర్య టిస్తూ ధర్మవరంలో నిర్వహించే కార్య క్రమానికి హాజరు కావ డానికి ఆమె వెళు తున్న సందర్భంగా మండల కేంద్రంలో పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్య కర్తలు పూలమాలలు వేసి స్వాగతం పలికా రు. ప్రజలు అభిమాను లు , కార్యకర్తల కోరిక మేరకు వాహనం నుంచి దిగి జాతీయ రహదారిపై నిలుచుని ప్రజలకు కరచాలనం చేస్తూ వారు అందిం చిన పూల బొకేలను పూలమాలను విన మ్రంగా స్వీకరించారు. నినాదాలు చేస్తున్న ప్రజలకు అభివాదం చేశారు. ధర్మవరం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పూల బొకే అందించి స్వాగ తం పలికారు. ప్రప్ర థమంగా ముధోభకు విచ్చేసిన నారా భువ నేశ్వరుని చూడడానికి చుట్టుపక్కల



ప్రాంతాల వారు స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్థానిక మహిళలు హార తులు పట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి రమేష్ బాబు, పట్టణ అధ్యక్షులు మనోహర్, తుమ్మల నాయుడు, ఆనంద్, సూర్య శేఖర రాజు, అశ్వర్థ రెడ్డి, గోపాల్ రెడ్డి, పతి రెడ్డి సిరాగారిపల్లి రవి, రంగయ్య, పీరా, అశోక్, తిరుపాలు, రంగనాయకులు, ముక్తాపురం సర్పంచ్ హరి, దొరిగల్లు సూరి గంగాధర్ కరుణాకర్ కనుమ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల న్యాయమైన కోరికలను వెంటనే తీర్చాలి : జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు

కనేకల్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన కోరికలను వెంటనే ప్రభుత్వం తీర్చాలని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు చల్లా కిషోర్ చౌదరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు స్థానిక తహశీల్దార్ ముందు నల్ల బ్యాడ్జీలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు చెల్లా కిషోర్ చౌదరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 15 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్, డైలీ, ఫుల్ టైమ్ వర్కర్స్ పనిచేస్తున్నారు. ఈ వర్గానికి చెందిన ప్రతి ఉద్యోగికి ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యలు ఉన్నాయి. 12వ పిఆర్సి కమీషన్ వేసినప్పటికీ నేటికీ ఏ మాత్రం ప్రగతి లేదన్నా రు. సంఘాలతో చర్చించి, జిల్లాల పర్యటనలు, ఉద్యోగుల నుండి సమాచారాన్ని సేకరించి అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదికను సమర్పించుటకు చాలా గడువు కావాల్సి వుంటుంది. 01.07.2023 నుండి 12వ పి ఆర్ సి అమలు కావలసి ఉంది. విపరీతంగా ధరలు పెరిగిపోయాయి, కావున తక్షణమే మధ్యంతర భృతి (ఐ.ఆర్) 30శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగులు తమ సొంత డబ్బును సబ్స్క్రిప్షన్ గా కడుతూ పి.యఫ్. ఏపి జి యల్ ఐ లోన్స్, పార్ట్ ఫైనల్స్ దరఖాస్తు చేసుకున్నా నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయి. సరెండర్ లీవ్ ఎన్కా ష్మెంట్, మెడికల్ రీయంబర్స్మెంట్, 11వ పి.ఆర్సి, డి. ఏ బకాయిలు, ఉద్యోగుల టి.ఏ , డి.ఏ బకాయిలు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయి. తక్షణమే ఇరవై ఐదు వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాలని అనేక సార్లు ప్రాతినిధ్యం లు, ఏపీ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలు, గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకొని



వెళ్లినప్పటికీ ఫలితాలు లేవు అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించే విషయంలోనూ నేటికీ ఒక స్పష్టత రాలేదు. ఉద్యోగ నియామకాల్లో ఎన్ఎంఆర్, పార్ట్ టైం, ఫుల్ టైం ఔట్సోర్సింగ్, ఎంటీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులుగా నియామకమైన వారందరినీ క్రమబద్ధీకరించాలని, డిపార్ట్మెంట్ ల వారీగా వున్న సమస్యలు అధికంగా ఉన్నాయి అన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఉమ్మడి సమస్యల పరిష్కారం కోసం తప్పనిసరి పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా వెంటనే అందించాలన్నారు. ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కి నోటీసు సమర్పించి ఏపీ జేఏసీ పక్షాన నేడు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించాము అన్నారు. భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం కాకుండా పై సమస్యలను పరిష్కరించాలని మరియు మధ్యంతర భృతి (ఐ.ఆర్) 30 శాతం తక్షణమే ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కార్మికులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పరిధిలోని జానకంపల్లి క్రాస్ వద్ద బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న ఆంధ్ర మాధ్యమాన్ని



తరలిస్తున్న ఈడిగ ప్రసాద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 20 బాటిల్ల ఆంధ్ర మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు అనంతరం వ్యక్తిపై కేసు నమోదు చేసి ఆంధ్ర మద్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారని బుక్కపట్నం ఎస్సై సురేష్ బాబు తెలియజేశారు

## వినాయక క్లాస్ స్టోర్ ప్రారంభించిన బొంబాయి

యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని బుధవారం తెల్లాకుల ప్రతాప్ వినాయక క్లాత్ స్టోర్ ను వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాసా చంద్రమోహన్, అవుకు నాగరాజు, రామ్మోహన్, బాల పెద్ద రామంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రేపటి భారత్ బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు సహకరించండి

### – సిపిఎం మండల కార్యదర్శి ఎన్. మధుసూదన్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా రైతులు పండించిన పంటల దిగుబడులకు కనీస మద్దతు ధరపై చట్టం చేయడంతో పాటు, ఇతర సమస్యలను పరిష్కరించాలని అన్ని రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రేపటి (శుక్రవారం) భారత్ బంద్‌ను అన్ని రైతు సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు తమ మద్దతు తెలిపి సహకరించాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్. మధుసూదన్ కోరారు. బుధవారం సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్ ఒక ప్రకటన విడుదల చేశారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు సంబంధించి తీసుకొచ్చిన నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు ఇచ్చిన అన్ని రకాల హామీలను అమలు పరచాలని ఈ సందర్భంగా కోరుతున్నట్లు చెప్పారు. రేపటి భారత్ బంద్‌కు అన్ని ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు ఇప్పటికే తమ వంతు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. వామపక్ష పార్టీలు రైతు సంఘాలు చేపట్టిన బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు చెప్పారు. అన్ని రైతు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగే దేశవ్యాప్త బంద్ కు అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్ పిలుపునిచ్చారు.

## అక్రమ పదోన్నతులను రద్దు చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్కేయూలో పాలక మండలి అనుమతి లేకుండా ఇచ్చిన జూనియర్ లైబ్రరీ అసిస్టెంట్ గ్రేడ్ 1 ప్రమోషన్ ను రద్దు చేయాలని ఎస్ కే యు వైస్ ఛాన్సలర్ హుస్సేన్ రెడ్డికి విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బాగోతం



రెడ్డికి అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా జూనియర్ అసిస్టెంట్ నుంచి లైబ్రరీ జూనియర్ అసిస్టెంట్ కు బదిలీ రూపంలో ప్రమోషన్ ఇచ్చి నిరుద్యోగులకు వర్సిటీ యాజమాన్యం అన్యాయం చేశారన్నారు. అదే పంతగా మాజీ ఉపకులపతి రామకృష్ణారెడ్డి కాసులకు కక్కుర్తి పడి నిబంధనలు లేనప్పటికీ అప్పుడున్న అధికారులను భయపెట్టిచ్చి పదోన్నతులు ఇచ్చారని, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసా రాష్ట్ర అధ్యక్షుడు వేమన, ఎస్కేయు వైస్ ప్రెసిడెంట్ వంశీ కృష్ణ పాల్గొన్నారు.

## మానవత్వం చూపిన ఎంఈఓ, ఉపాధ్యాయులు

### – అనారోగ్యానికి గురైన ఎంటీఎస్ ఉపాధ్యాయుడుకి చేయూత

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని కమ్మ వారిపల్లి రథమికోన్నత పాఠశాలలో బుధ వారం ఎంటిఎస్ ఉపాధ్యాయుడు నేల కోటప్ప తీవ్ర అనారో గ్యానికి గురై, పాఠశాలలోనే పడిపోవడంతో హుటాహుటిన కదిరి ప్రాం తీయ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్సలు చేయించి, అనంతరం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యా యు లు, ఎంఈఓ లు సురేష్ బాబు, రమణ



దాదాపు రూ.32 వేల రూపాయలు విరాళాలు సేకరించి అదేవిధంగా జిల్లా లోని ఎం టీఎస్ ఉపాధ్యా యులు లతోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి కే నాగరాజ్ 11000 ఫోన్ పే నెంబర్ కు ఆర్థిక సహాయం అందిం చారు. ఈ సందర్భంగా నేలకొ టప్ప కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉపాధి కూలీలను పెంచండి : ఎంపీడీవో

తనకల్లు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లుతో బుధ వారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పూల నరసింహులు మాట్లాడుతూ వార్షిక గడువు ముగిస్తుండడంతో మీకు కల్పిం చిన ఉపాధి హామీ



పనులను త్వరగా తిను పూర్తి చేయడా నికి ప్రతి గ్రామము లోనూ ఉపాధి కూలీ లను పెంచి ఆ పను లను పూర్తి చేయాలని తెలిపారు. మండల వ్యాప్తంగా 2050 మం ది కూలీలు పనిచేస్తుం డాలని అందులో కనీ సం 50 శాతం పైచిలు కు మందితోనైనా పనులు కల్పించాలని తెలిపారు. అలా కాదని నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసు కోవాలని ఏపీఓ మరి యమ్మకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వికలాంగుల సంక్షేమం, సాధికారిత అజెండగా ఈనెల 17న నిర్వహిస్తున్న వీహెచ్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి వికలాంగులు తరలిరావాలని విహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఆర్పిఎస్ విహెచ్పిఎస్. వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ హాజరవుతరని తెలిపారు. వికలాంగుల సంక్షేమం కోసం ఇప్పటి వరకు అనేక విధాలుగ ఆందోళనలు చేసి కొన్ని ప్రయోజనాలు సాధించుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికీ ప్రభుత్వం పట్టించుకోని కొన్ని డిమాండ్ల సాధనకు ముందుకు కదులుతున్నామన్నారు. ముఖ్యంగా బ్యాక్లాగ్ పోస్ట భర్తీ , పింఛను నెలకు రూ.6 వేలకు పెంపు జరగాలన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు అనుగుణంగ గౌరవంగా వికలాం గులు బతికేందుకు పెన్షన్ పెంచుకోవడం చాలా అవసరం అన్నారు. స్వయం ఉపాధికి విరివిగ ఎటువంటి సూరిటీ లేకుండ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని ఆయన అన్నారు. అర్హత గల ప్రతి వికలాంగుడుకి ఉచితంగ బస్సు ,రైలు ప్రయాణానికి పాసులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని వికలాంగులకు ఇంటి స్థలం మంజూరు చేసి,ప్రభుత్వమే పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఇలాంటి అనేక ప్రధాన డిమాండ్ లను ప్రభుత్వం ముందు ఉంచి సాధించుకునేందుకు వికలాంగులు ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# వేతనాలు పెంచి ఆదుకోండి

## – గురుకుల విద్యాలయాల సంస్థ మ్యాన్ పవర్ ఉద్యోగులు..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని గురుకుల విద్యాలయాల్లో డేటా ఏంటి ఆపరేటర్, జూనియర్ అసిస్టెంట్స్, రికార్డ్ అసిస్టెంట్స్, ఆఫీస్ సబార్డినేటర్లు, ఎంపీ డబ్ల్యూ, నైట్ వాచ్ మెన్లు గా మ్యాన్ పవర్ కింద పని చేస్తున్న మాకు జీతాలు పెంచి ఆదుకోవాలని ఉద్యోగులు సి రవికుమార్, అర్.జయరావ్, డి.మదన్ మోహన్ రావు, అక్బర్ బాషాలు రాష్ట్ర గురుకులాల సెక్రటరీలు, ప్రభుత్వాలను కోరారు. బుధవారం నగరంలోని ప్రెస్ క్లబ్లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో తాము 2004 సంవత్సరం నుండి రూ. 2500 జీతం నుండి ప్రస్తుతం రూ. 12000 లు మ్యాన్ పవర్ కింద జీతం చేసుకుంటూ పనిచేస్తున్నామని తెలిపారు. తాము అనేకమార్లు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అనేకమార్లు రాష్ట్ర గురుకుల సెక్రటరీలకు వినతి పత్రాలు అందజేసిన స్పందన లేదన్నారు. చివరకు న్యాయస్థానం కూడా ఆశ్రయించి తమకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరామని తెలిపారు. అయితే గురుకులాల సెక్రటరీ అందరిని తొలగించారని, కొంతమంది ప్రిన్సిపల్స్ కుఅనుకూలంగా ఉన్న వారిని స్కూల్లో పని చేయించుకుంటున్నారని తెలిపారు. మరికొందరిని డిప్యూటేషన్ పై వేరే జిల్లాలకు




వేశారన్నారు. రోజుకు కూలీ రూ. 300 మాత్రమే ఇస్తాము ఇష్టముంటే చేయండి లేకుంటే వదిలేయండి అని చెబుతున్నారని, ఎస్ఐ కూలీల కంటే తమ బతుకు దుర్భరంగా మారాయని, కరోనా సమయంలో వేతనాలు ఇవ్వకున్నా పనిచేశామని, దసరా ,సంక్రాంతి పండుగలకు వేతనాలు ఇవ్వరని వాపోయారు. పని మాత్రం రెగ్యులర్ ఉద్యోగస్తులతో సమానంగా చేయించుకుంటారన్నారు. గురుకులాల్లో పనిచేస్తున్న దాదాపు 800 మంది కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ప్రభుత్వం గురుకులాల్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత కల్పించి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న సుబ్బయ్య, ఎం వెంకటసుబ్బయ్య, ఎం రాముడు, ఎస్ నాగ మునీంద్ర, సి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆలూరు సాంబశివారెడ్డి పుట్టినరోజు వేడుకలు

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు హాజరయ్యారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పుట్టినరోజు సందర్భంగా ఆర్డీటీ బధిరుల పాఠశాలలో విద్యార్థులకు వాలంటీర్ల ఆధ్వర్యంలో పెన్నులు, ప్యాడ్స్, స్కేల్స్, వాటర్ బాటిల్స్ ను సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు చేతుల మీదుగా అందజేశారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.. సాంబశివారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాను అన్నారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.నాయకులు మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి శ్రేయస్సు కోరుతూ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, సాంబశివారెడ్డి నియోజకవర్గానికి రెండు కళ్ళలాంటివారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ మండ



ల ఇంచార్జ్ ఆలూరి రమణారెడ్డి, జెడ్పిటిసి నీలం భాస్కర్, ఎంపీటీసీ వెంకటశివారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, చికెన్ నారాయణ స్వామి,చంద్ర మోహన్,అగ్రహారం రాము, జేసిఎస్ కన్వీనర్ బైపు రెడ్డి, లక్ష్మీనారాయణ, వాలంటీర్ల మిత్రబృందం, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సీపీ మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఉచిత వివాహ మహో త్సవం

ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొ త్తపల్లి బంగారు బండ పై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి దేవస్థానం ఆవరణలో శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో బుధవారం కదిరి జోగి శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కోడూరు శ్రీకాంత్, ఆలయ నిర్మాణ సంక ల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిం చిన తొలి వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆలయ నిర్మా ణ సంకల్పకు లు పచ్చార్ల ఆంజనేయు లు నాయుడు మాట్లా డుతూ11 జంటల సామూహిక ఉచిత వివాహాల కార్యక్ర మంలో భాగంగా తొలి ఉచిత వివాహ కార్యక్ర మంలో అమడగూరు, ఓడిచెరువు మండలా లకు చెందిన వధువ రులకు జోగి శ్రీదేవి ఫౌండేషన్ కోడూరు శ్రీకాంత్ నూతన వస్త్రాలు, మంగళ సూత్రం తదితర పెళ్లి సామాగ్రి అందించగా, పురోహిత పూజారులు పంచరత్న సురేష్ శర్మ కళ్యాణం నిర్వహించినట్లు తెలిపారు. అంతక ముందు వినాయకస్వామికి, సుబ్రహ్మణ్యం స్వామివారికి అర్చనలు, శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారికి అభిషేకం, పట్టు వస్త్రాలు సమర్పించి ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయు లు నాయుడు పూజ లు నిర్వహించి తీర్థప్రసాదాలు



అందించి, వివాహ వేడుకలలో పాల్గొన్న బంధుమిత్రులకు భోజనాలు ఏర్పాటు చేశారు.పేద వధూ వరులకు ఉచితంగా నూతన వస్త్రాలు, మంగళసూత్రాలు అందించి,సామూహిక వివాహ సేవా కార్యక్ర మాలు నిరంతరం కొనసాగిస్తామని,శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి దేవస్థానంలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవా లని ఈసందర్భంగా పచ్చార్ల ఆంజనేయు లు నాయుడు తెలి పారు. ఈ కార్యక్ర మంలో ఆలయ సేవ కులు బ్యాంక్ శీనా, ఆనంద్, దప్పు నరేష్, మణికంఠ సుధాకర, సర్వేయర్ గంగు లప్ప,సునీల్,ఉత్తమరెడ్డి,సుదర్శన్ రెడ్డి, సీసికెమెరా శంకర్, సందీప్,శ్రీరాములు,రమేష్ పాల్గొన్నారు.

## వైభవంగా వసంత పంచమి వేడుకలు..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని స్థానిక రామన్ స్కూల్ ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్ మాస్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా సరస్వతీ అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమం



నిర్వహించినట్లు తెలిపారు . అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన భజనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలపై నేడు ఆర్జెడి సమీక్ష

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నేడు నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డ్రామా హాలలో మార్చి 2024 జరగబోయే పదో తరగతి పరీక్షల ఉదయం 9:45 గంటలకు పైన ఆర్జెడి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారని డిఈఓ బి.వరలక్ష్మి , ఏసీ గోవింద నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లా లోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాలల హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్, ఎంఈఓ-1, ఎంఈఓ-2 లు సమీక్ష సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని కోరారు.

# రైతులపై లాఠీచార్జ్ చేయడం దుర్మార్గం..

## – విసీ కే రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రైతులు తమ పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, రుణ మాఫీ అమలు చేయాలని, పంటల బీమా మంజూరు చేయాలని దేశ రాజధాని ఢిల్లీలో నిరసన తెలిపేం దుకు



వెళుతున్న పంజాబ్, హర్యానా రాష్ట్రాల రైతులపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లాఠీచార్జి, భాష్పవాయువు ఉపయోగించి అడ్డుకోవడం దుర్మార్గమని విసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్ ధ్వజమెత్తారు. బుధవారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో వైస్సార్సీపీ ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలం చెందారన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరా ల కాలంలో డ్రిప్,స్ప్రింక్లర్లు పరికరాలు ఇవ్వకుండా రైతుల మెడలకు ఉరి బిగించే విధంగా మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించి రైతులను అప్పుల ఊబిలోకి నడుతోందని ధ్వజమెత్తారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఢిల్లీలో ఉద్యమిస్తున్న రైతులపై కర్కశంగా వ్యవహరిస్తూ దాడులు చేయించడం అప్రజాస్వామికమని, కేంద్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో రైతులే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విసీ కే పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుగుంట సోముశేఖర్, జిల్లా నాయకులు వి. గోపాల్. మహేష్. రాజు తదితరులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి విద్యార్థులను తరలించే ప్రైవేటు పాఠశాల బస్సులను సీజ్ చేయండి

## – సీఐకి ఏఐఎస్ వినతి



**ధర్మవరం మేజర్ న్యూస్** : ధర్మవరం పట్టణంలో పరిమితిమించి విద్యార్థులను తరలించే ప్రైవేటు పాఠశాల కళాశాల బస్సులను సీజ్ చేయాలని ఏఐఎస్బి విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఏఐ ఎస్బి జిల్లా కార్యదర్శి పోతలయ్య జిల్లా అధ్యక్షులు జగదీష్ తదితరులు సిఐ సుబ్రహ్మణ్యం కలిసి వినతిపత్రం సమర్పించారు. నాయకులు పోతలయ్య జగదీష్ బస్సుల ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం వారు పరిమితికి మించి విద్యార్థుల రవాణా చేస్తున్నారు తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. పట్టణంలో ఉన్న ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం వారు ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారం పరిమితికి మించి విద్యార్థులను రవాణా చేస్తున్నారన్నారు. అదేవిధంగా వారు నడిపే బస్సులకు స్పీడోమీటర్ ఫస్ట్ ఎయిడ్ కి ఇలాంటివి ఏమీ ఉండవు అదేవిధంగా ప్రతి ఒక్క డ్రైవర్ కి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఇష్టానుసారంగా రవాణా చేస్తున్నారు కాబట్టి తక్షణమే వాటిపై చర్యలు తీసుకొని ప్రమాదకరపు రవాణాను నివారించాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్బి) సంఘం తరఫున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి జిల్లా సహాయ కార్యదర్శి సాయికిరణ్ ఏఐఎస్బి పట్టణ ఉపాధ్యక్షులు జయపాల్ యాసిన్ గణేష్ హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఆజాద్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆకస్మిక మృతి

కదిరి, మేజర్న్యూస్ :పట్టణంలోని వలిసాబ్ రోడ్డులో ఉన్న ప్రైవేటు ఆజాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫారుక్ (టిటూ) (47) బుధవారం మధ్యాహ్నం తన స్వగృహంలో ఆకస్మికంగా మృతి చెందారు. ఆజాద్మోడల్ స్కూల్ స్థాపించి గత కొన్ని సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించారు. టిటూ ఆకస్మిక మరణంతో పట్టణ వాసులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పట్టణంలో మృతుడు ఫారుక్ మంచి గుర్తింపుతో పాటు మంచి మనసున్న వ్యక్తి అంటూ పలువురు పేర్కొన్నారు. టిటూ మృతిపై కదిరి డివిజన్



ప్రైవేటు పాఠశాలల కమిటి సభ్యులు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపంను వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ టిటూ మృతి వార్త తెలుసుకొన్న కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ వారి ఇంటికి చేరుకొని భౌతిక ఖాయంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# అగళి హైవే రోడ్డులో కాశ్మీరీ ఫ్యామిలీ డాబా ప్రారంభం

అగళి మేజర్ న్యూస్: అగళి జాతీయ రహదారిలో కసాపురం గ్రామానికి చెందిన రాజుచంద్రులకు సంబంధించిన కాశ్మీరీ ఫ్యామిలీ డాబా ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ఘనంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ హోటల్ నందు ఎంతో రుచికరమైన బిర్యాని,దాల్ రోటి,ఫిష్, అపోలో ఫిష్, ఎగ్ రైస్,కబాబ్ తదితర రుచికరమైన భోజనాలను సరసమైన ధరలకు అందజేయబడునని వారు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జెడ్పిటిసి ఉమేష్, ఇరిగేపల్లి శ్రీనివాస్, కసాపురం శివన్న, సర్వేయర్ హనుమంతరాయప్ప, ఎస్సీ సెల్ భూతరాజు, స్థానిక వైకాపా నాయకుడు గంటా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ జయంతిని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించడంపై హర్షం

నల్లమాడ, మేజర్ న్యూస్ : సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా జరపా లని తీసుకున్న నిర్ణ యం పై గిరిజన విద్యా ర్థి హక్కుల పోరాట సమాఖ్య రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వి.రామప్రసాద్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. బంజారా జాతి బిడ్డలకు ప్రభు త్వం శుభవార్త అని, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అధికారి కంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏటా ఫిబ్రవరి 15వ తేదీన సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు జరపాలని జీవో జారీ చేసింది. ఉమ్మడి అనంతపురం జిల్లా నందు అధికారికంగా వేడుకలు నిర్వహించా లని ప్రభుత్వ ఉత్త ర్వులు జారీ చేయడం తో ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డికి బంజారా గిరిజన సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచండి



రొళ్ల, మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా పనులకు కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీఓ ప్రసాద్ సూచించారు. బుధవారం స్థానిక మండల్ ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ,100 రోజులకు దగ్గర ఉన్న కుటుంబాలను వెంటనే గుర్తించి 100 రోజులు పూర్తి చేయించాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా ఎండ తాపం ఎక్కువ అవుతున్న నేపత్యం లో ఉదయం 6 గంటలకు పనులకు వెళ్లి 10 గంటల వరకు పనులు జరిగేలా చూడాలన్నారు. ఏ ఒక్క కూలీ జీవోనోపాదికి ఇబ్బందులు పడకుండా వారం వారం బిల్లు అందేలా బిల్లు పెట్టాలన్నారు.ఈ సమావేశం నందు ఏపీఓ ఓబుళప్ప, ఉపాధి హామీ పథకం టీఏ లు, ఎఫ్ఏ లు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆల్లుగుండు పంచా యతి రత్నాలపల్లి కి చెందిన వైకాపా నాయ కుడు లక్ష్మిపతి రెడ్డి ప్రమాధవ శాత్తు రోడ్డు ప్రమాదం లో గాయపడ్డారు. బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి వారి నివాస ముకు వెళ్లి ఆయన్ను పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసు కొన్నారు. వైద్యునిగా సలహాలు సూచనలనిచ్చారు. ఎంపీపీ రమణా రెడ్డి, ప్రణీత్ రెడ్డి, సర్పం చుల సంఘం అధ్య క్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డితో పాటు పలు వురు నాయకులు ఉన్నారు.

# తెలుగుదేశం పార్టీకి కంచుకోట కళ్యాణదుర్గం

**– దుర్గంలో పార్టీ జెండా ఎగురవేద్దాం**

**– అమిలినేని సురేంద్రబాబు తనయుడు యశ్వంత్**



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ప్రజాసేవ చేయాలని తలంపుతో తెలుగుదేశం పార్టీలో ఉండి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి వచ్చే విధంగా తన వంతు బాధ్యతగా మా నాన్న అమిలినేని సురేంద్రబాబు రాజకీయ రంగ ప్రవేశం చేశాడని అమిలినేని సురేంద్రబాబు తనయుడు యశ్వంత్ విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని బ్రహ్మయ్య గుడి వెనక చిత్తూరు కుందుర్తి రోడ్డు మధ్యలో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి మరియు నివాస గృహం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి పిలవకపోయినా స్వచ్ఛందంగా పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు . ఈ భూమి పూజ కార్యక్రమం అనంతరం విలేకరులతో యశ్వంత్ కుటుంబ సభ్యులు ఇస్తా గోష్టిగా మాట్లాడారు. యశ్వంత్ మాట్లాడుతూ మా నాన్న అంలినేని సురేంద్రబాబు ప్రజా అంకిత స్వభావం సేవ భావం ప్రజా శ్రేయస్సు పట్ల ఆయనకున్న అంకిత భావాన్ని గుర్తించిన తెలుగుదేశం అధిష్టానం కళ్యాణదుర్గం పార్టీ అభ్యర్థిగా సానుకూలతను చూపడం వల్ల కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ఇక్కడే నివాసం ఉంటూ ప్రజాసేవ చేయడానికి ముందుకు వచ్చామని అందులో భాగంగా ఈ భూమి పూజ కార్యక్రమం అని యశ్వంత్ తెలియజేశారు. మా నాన్న సురేంద్రబాబుకు తెలుగుదేశం అధిష్టానం అధికారికంగా కళ్యాణదుర్గం అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే పార్టీ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తామన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలు శ్రేయోభిలాషులు అమ్మినేని సురేంద్రబాబును ఆదరించి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు పత్రికా ప్రకటన రూపంలో కుటుంబ సభ్యులు కోరుతూ తెలియజేస్తున్నారన్నారు. అభ్యర్థిని ప్రకటించిన తదనంతరం తర్వాత కార్యాచరణ రూపొందించి తెలియజేస్తామన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమం అనంతరం భారీ స్థాయిలో భోజన వసతి ఏర్పాటు చేసి ఎవరికీ ఏ లోటు లేకుండా భోజన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగించారు. ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా వందల సంఖ్యలో భారీగా తరలిరావడం ఎంతో సంతోషకరమని అమలినేని సురేంద్రబాబు కుటుంబ సభ్యులు ఆయన చిరకాల మిత్రులు శ్రేయోభిలాషులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఘనంగా శ్రీ పంచమి వేడుకలు..

**– సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి విచ్చేసిన చిన్నారులు**

**–చిన్నారులకు ఉచితంగా పలకలు పూజా సామాగ్రిని అందించిన ఎస్ఐ శివ, కరస్పాండెంట్లు శ్రీనివాసులు, మారన్న**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన బెళుగుప్పలోని సన్ రైజర్స్, శ్రీనివాస విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం చదువుల తల్లి సరస్వతి దేవి జయంతి శ్రీ పంచమి (వసంత పంచమి) ని ఎంతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్లు శ్రీనివాసులు, మారెన్న ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పంచమి వేడుకలు సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి విచ్చేసిన చిన్నారులకు పాఠశాల యాజమాన్యం సహకారంతో ఎస్ఐ శివ, మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీ కుమార్ రెడ్డి, ఉచితంగా పలకలు,పూజా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్లు మాట్లాడుతూ సరస్వతీదేవి పుట్టిన రోజు శ్రీపంచమి. విద్యాభ్యాస ప్రారంభానికి అనువైన రోజు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడానికి తల్లిదండ్రులు ఆరాటపడేరోజు. అక్షరాల ను దిద్దించడంతో విద్యాభ్యాసం ప్రారంభం అవుతుంది. 'అక్షరం' అంటే క్షయము లేనిది, నాశనం లేనిది అని అర్థం. మనం సంపాదించే సంపదల్లో ఏదైనా నశిస్తుంది కానీ అక్షర సంపద, విద్యా సంపద మాత్రం నశించదు. అటువంటి అక్షరాభ్యాసాన్ని ప్రారంభించే ముందు సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమేసదా" అని చదువుల తల్లి అయిన శ్రీ సరస్వతీ దేవిని ప్రార్థించడం ఆచారం. చదువుల తల్లి అక్షరాల అధిదేవత, విద్యాధిదేవత, పుస్తకపాణిని, జ్ఞానప్రదాయిని అయిన శ్రీ సరస్వతిజన్మదినం – మాఘ మాసం శుక్ల పక్ష పంచమి. ఈ సంధర్భంగా శ్రీ మహా గణపతి,శ్రీ సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి, అభిషేకం, శ్రీ సరస్వతీ అష్టోత్తరం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ శివ, కస్పాండెంట్లు శ్రీనివాసులు, మారెన్న చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసంలో భాగంగా అక్షరాలు దిద్దించారు. అనంతరం చిన్నారులకు తీర్థప్రసాదాలు అందజేశారు.